




# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 16, మే 2023 | 16 పేజీలు


## సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

16వ పేజీలో...



# దంచికొడుతున్న.. ఎండలు



**వడగాల్పులతో సొమ్మసిల్లుతున్న జనం..**

**వృద్ధులు, పిల్లలు జర జాగ్రత్త**

**అత్యధికంగా మధిర మండలంలో 48 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు**

**నిర్మానుష్యంగా రోడ్లు**

2 లో..

**ఖమ్మం, ప్రభాతవార్త:**

గత రెండు రోజులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎండలు దంచికొడుతున్నాయి. వడగాల్పులు, ఉక్క పోతలతో జనం సొమ్మసిల్లిపోతున్నారు. ఎండలు నిప్పులు కొలిమిగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామాలలో వరికోతల సీజన్ కావడంతో రైతులు, కూలీలు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 12గంటలలోపే పనులు ముగించుకుంటున్నప్పటికి అవసరాల నిమిత్తం











2లో..

# మాజీ సైనికుల సంక్షేమానికి పెద్దపీట

## కలెక్టర్ వీపి. గౌతమ్

**ఖమ్మం, మే 15, ప్రభాతవార్త:**

మాజీ సైనికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసీలోని సమావేశ మందిరంలో జిల్లా సైనిక బోర్డు సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సైనికుల కుటుంబాలకు, మరణించిన సైనికుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం పలు రాయితీలు, ఆర్థిక సహకారం, పథకాలు అమలు చేస్తుందన్నారు. మున్సిపల్ పంచాయితీల నుంచి ఆస్తి పన్ను మినహాయింపు విషయమై చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. బకాయిలు మొత్తానికి మినహాయింపు ఉత్తర్వులు సంబంధిత అధికారుల జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాలంటరీ అవార్డు గ్రహీత ఎన్. రోశయ్యకు నగదు గ్రాంట్ చెల్లింపుకు చర్యలు చేపట్టాలన్నారు. గన్ లైసెన్స్ కొరకు దరఖాస్తు




# దంచికొడుతున్న ఎండలు

**(మొదటి పేజీ తరువాయి..)**

తప్పనిసరి పరిస్థితులలో కొంతమంది జనం బయటకు వెళ్లి ఎండ బారినపడుతున్నారు. ఇండ్లలో ఉన్న జనం సైతం వేడి గాలుల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన ఎండకు ఫ్యాన్లు, కూలర్లు ఏ మాత్రం పనిచేయలేకపోతున్నాయి. మరోపక్క వాతావరణ శాఖ అధికారులు సోమవారం మధిర మండలంలో 48డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయినట్లు వెల్లడించారు. అలాగే ఖమ్మం, భద్రాచలం, ఇల్లందు, చర్ల, కొణిజర్ల, పెనుబల్లి 47, ఖమ్మం రూరల్, కూసుమంచి 46, ఏన్కూర్ 44, సత్తుపల్లిలో 43 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఎండ తీవ్రత వల్ల రహదారులు నిర్మానుష్యంగా మారిపోయాయి. ఆర్టీసీ బస్సులలో జనం తిరగడానికి కూడా సహసించలేకపోయారు. తప్పనిసరి పరిస్థితులలో యువత, వృద్దులు, పిల్లలు తలకు పాగలు కట్టుకుని దూర ప్రాంతాలకు వెళ్లడం కనిపించింది. ఉద్యోగాలకు వెళ్లేవారు తీవ్ర ఇక్కట్లకు గురువుతున్నారు.

గ్రామాలలో వ్యవసాయ పనులకు వెళ్లిన కూలీలు వడదెబ్బకు గురవుతున్నారు. మరో నాలుగు రోజుల పాటు వాతావరణంలో ఎండ వేడి మరింత పెరగొ చ్చని వాతవారణ శాఖ అధికారులు వెల్లడించారు. వృద్దులు, పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అత్యవసర పరిస్థి తులలో తప్ప మిట్టమధ్యాహ్నం బయటకు రావద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండరాదు



**జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**

**ములుగు, మే 15, ప్రభాతవార్త :**

గ్రీవెన్స్‌లో వచి ్చన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండరాదని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ లు ఇలా త్రిపాఠి, వై.వి గణేష్‌లతో కలిసి నిర్వహించారు. ప్రజావాణిలో భూమి సమస్యలపై 7, పెన్షన్‌ల మంజూరుకు 2, ఇతర సమస్యలపై 6, మొత్తం 15 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కో ఆర్డినేటర్ ప్రత్యేక దృష్టి సారించి పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల సంఖ్య సేకరించి వివరించాలని ఆదేశించారు. ఇటీవల ఇంటర్మీడియట్, పదవ తరగతి ఫలితాలో ్ల ఉత్తీర్ణత సాధించినందుకు ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లను, విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆయన అభినందించారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. వెంకటాపూరం మండలం ఎదిర రోడ్డు పనులు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే వైద్య ఆరోగ్య క్యాంపులను నిర్వహించాలని సూచించారు. ప్రత్యేకంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు ఈ నెల 18 న వెంకటాపురం, ఏటూరునాగారం లో ప్రతిమ ఆసుపత్రి వారిచే నిర ్వహించనున్నట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల్లో పనులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్ జనరేషన్ ప్రోగ్రాం పథకం కింద రామప్ప చుట్టుపక్కల గ్రామాల యువతకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలని పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. ఆయా మండలాల్లో మంజూరైన అభివృద్ధి పనులు పెండింగ్‌లో లేకుండా తగు చర్యలు తీసుకొనుటకు మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్ జనరేషన్ ప్రోగ్రాం పథకం కింద ప్రత్యేక చొరవతో మల్లూరు, బుస్సాపూర్, మేడారం, నార్లాపూర్ గ్రామాలలో యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలన్నారు. రామప్పలో మంజూరైన పనులు వాటి వివరాలు తెలపాలని, పాలంపేట గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్, గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. జిల్లా సంక్షేమ ఉద్యోగుల డైలీ రిపోర్టు హాజరు తప్పనిసరి నమోదు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సక్రమంగా ఉండాలని, అందుకు మండల ప్రత్యేక అధికారులు మండలంలో రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖల జిల్లా అధికారుల పనితీరును, మండల ప్రత్యేక అధికారుల పనితీరును కలెక్టర్ అభినందించారు. అభివృద్ధి కార్యకలాపాలు సజావుగా సాగేలా ప్రణాళికలు రూపొందించుకొని గ్రామాల అభివృద్ధి చేయాలని సూచించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన నీళ్ల ట్యాంకులు ఏవైనా మరమ్మతులు ఉన్నట్లయితే వాటి వివరాలు తెలుపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ప్రతి హోటల్లో ఆహార తనిఖీ, మేడారం, ఏటూరునాగారం, వాజేడు మండలాల్లో తప్పకుండా చేయాలని వారు చిప్స్ ప్యాకెట్స్ కిరాణం షాపుల్లో ఉన్న వస్తువులు ఎక్స్‌పైరీ డేట్లు చూడాలన్నారు. ప్రత్యేక అధికారులు వీటిపై దృష్టి సారించాలన్నారు. టెక్నికల్ టీం తో కలిసి ఈ.ఈ ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా చిట్టెం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల్లో గుడుంబా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. గుడుంబా తయారీదారులపై బైండోవర్ కేసులు, పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా సిఎం కప్ సంబంధించిన టీ షర్టులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ ప్రజావాని కార్యక్రమంలో డిఆర్ఓ కూతాటి రమాదేవి, జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిపిఓ వెంకయ్య, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్, పీఆర్ ఈఈ జగదీష్, ఇరిగేషన్ అధికారులు, సిపిఓ ప్రకాశ్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, డివైఎస్ఓ వెంకటరమణ చారి, డివిహెచ్ఓ విజయ భాస్కర్, డిసిఓ సర్దార్ సింగ్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, డిడబ్ల్యూఓ ప్రేమలత, డిసిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి శ్రీనివాస్, డి.ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈ వర్షాకాలం కష్టమే...!

**మొదలు పెట్టని కంటాత్మకూర్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు**

**నడికూడ,ప్రభాతవార్త:**

హన్మకొండ జిల్లా నడికూడ మడలంలోని కంటాత్మకూర్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిదులు సమకూర్చి నిర్మాణ పనులకు శంకుస్థాపన కూడా చేసినప్పటికీ పనులు ఇంకా మొదలు కాలేదు.ప్రతీ వర్షాకాలం ప్రయాణీకులు ఇబ్బందులు పడుతుండగా ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల కల నెరవేరుతుందనుకుంటే ఇప్పటికీ పనులు మొదలు పెట్టకపోయే సరికి ప్రజలు వాపోతున్నారు. ఈ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు గత మార్చి నెలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. కాని పనుల్లో జాప్యం జరుగుతుండడంతో ఇప్పట్లో బ్రిడ్జి పూర్తయ్యే దాఖలాలు కనిపించడం లేదని పులువురు ఆభిప్రాయపడుతున్నారు. వచ్చే వర్షాకాలంలో కూడా ప్రయాణీకులకు తిప్పలు తప్పేలా లేవని అంటున్నారు.ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఈ ప్రాంత ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూశారు.ప్రతీ వర్షాకాలంలో నానా ఇబ్బందులు పడుతున్నారు.కొద్ది పాటి వర్షానికే రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ప్రయాణీకుల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు కాని అక్కడి పరిస్థితులు చూస్తే ఇప్పట్లో పనులు అయ్యేలా కనిపించడం లేదని ప్రజలు



వాపోతున్నారు. ఇప్పటికైనా పనులు ప్రారంభించి త్వరగా పూర్తయ్యేలా అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**- జయసాగర్,కంటాత్మకూర్ గ్రామం**

కంటాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రెండు నెలలు కావస్తున్నా ఇ ంకా పనులు ప్రారంభం కాలేదు,పట్టించుకున్న వారే లేరు.ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.పనులకు శంకుస్థాపన చేయడంతో ఎన్నాళ్ళ ను ంచో ఎదురుచూసిన మా కల నెరవేరుతుందనుకున్నాం కాని ఇంకా పనులు జరగడం లేదు.పనుల్లో జాప్యం కాకుండా వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.



# మాజీ సైనికుల సంక్షేమానికి పెద్దపీట

**(మొదటి పేజీ తరువాయి..)**

చేసుకున్న మాజీ సైనికుల దరఖాస్తుల పరిష్కారం వెంటనే అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు మాజీ సైనికులు, వారిపై ఆధారపడిన వారికి ప్రత్యేకంగా ఉద్యోగ మళా నిర్వహించాలన్నారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో మాజీ సైనికులకు ఇళ్ల కేటాయింపులు చేపట్టాలన్నారు. స్వయం ఉపాధి కల్పనకు, పోటీ పరీక్షలకు, సన్నద్ధం పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిం ఆలన్నారు. మాజీ సైనికులకు కల్పిఉన్నత్న సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ లు స్నేహలత, ఎన్. మధుసుధన్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఆర్.శిరీష, జిల్లా ఇంచార్జి సైనిక సంక్షేమ అధికారి శ్రీరామ్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి. మాలతి, డిఆర్‌డిఓ విద్యా చందన, డిపీఓ అప్పారావు, డిపిఆర్ఓ ఎం.ఏ గౌస్, ఎల్ భాస్కర్, వి. రవి మారుతి, అధికారులు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**భూపాలపల్లి, మే15, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 30 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

**హాజరైన ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క**

**ములుగు, మే 15, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క ముఖ్య అతిథిగా హాజరై గుడికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్ర మౌళి, ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి వేదిక ప్రజావాణి కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజల సమస్యలు పరిష్కారానికి వేదిక ప్రజావాణి కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. జిల్లాలోని వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ప్రజలు భూసమస్యల పరిష్కారానికి రెండు పడకగదులకు భూసమస్యల పరిష్కారానికి వితంతువు, ఆసరా, దివ్యాంగుల పెన్షన్ల గురించి తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని అందులో రెవెన్యూశాఖకు సంబంధించిన 30దరఖాస్తులు కాగా, పోలీస్‌శాఖకు నాలుగు, మున్సిపాలిటికి నాలుగు, వ్యవసాశాఖ 2, తదితర డిపార్ట్‌మెంట్లను కలిపి మొత్తం 52దరఖాస్తులు సోమవారం వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిష్కారం నిమిత్తం వారి వారి శాఖలకు పంపించడం జరుగుతుందని సాధ్యమైనంత త్వరగా ఈ దరఖాస్తులను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి స్టేషన్‌ఘన్‌పూర్ కృష్ణవేణి డీఆర్‌డీవో పీజీ జి.రాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, ముఖ్యప్రణాళిక అధికారి ఇస్మాయిల్, డీసీవో కిరణ్‌కుమార్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, పరిపాలన అధికారి మన్సూరి, ఎతేషాన్ అలీ పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో దొంగల హల్ చల్

-రూ. 1 లక్ష విలువైన సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లిన దొంగలు -ఉలిక్కి పడ్డ సత్తుపల్లి ప్రజలు

<u>*సత్తుపల్లి, మే 15, ప్రభాతవార్త:*</u>

దినదినాభివృద్ధి చెందుతున్న సత్తుపల్లి పట్టణంలో ప్రజలు గత కొంతకాలం నుంచి ఏ విధమైనటువంటి దొంగతనాలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని కాకర్లపల్లి వెళ్లే రోడ్డులో ఓ సెల్ షాప్‌లో దొంగలు ప్రవేశించి షాపులో ఉన్న విలువైన సెల్ ఫోన్లను దోచుకోవడమే కాకుండా క్యాష్ కౌంటర్‌లో నగదును దొంగిలించడానికి కూడా ప్రయత్నం చేయగా, కౌంటర్‌లో నగదు లేకపోయే సరికి ఆ సెల్ ఫోన్లు ఎత్తుకెళ్లడం జరిగింది. సోమవారం ఉదయం షాపు యజమాని పొదిలి మాధవరావు షాపు తీసేందుకు చూడగా దొంగలు లోపలికి ప్రవేశించి సెల్‌ఫోన్ల ఎత్తుకెళ్లారని లబోదిబో మంటూ తీవ్ర ఆందోళనకు గురైయ్యారు. దొంగలు ఈ షాపుతో పాటు పక్కనే ఉన్న మరో షాపులో కూడా దొంగతనానికి ప్రయత్నం చేసి అక్కడ ఏమీ దొరక్కపోయేసరికి ఈవిలువైన సెల్ ఫోన్లతోనే ఉడాయించారు. పట్టణంలో దొంగతాలకు తావులేకుండా ప్రశాంత వాతావ రణంలో వ్యాపార, రాజకీయ వివిధ వర్గాలకు చెందిన ప్రజలు జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు ఈసెల్ షాపు, మరో సెల్ షాపులో దొంగతానికి పాల్పడటంతో సత్తుపల్లి పట్టణ ప్రజలు ఉలిక్క పడ్డారు. ప్రస్తుతం తీవ్ర ఎండల నేపథ్యంలో ఏసీలు ఉన్న వారు లోపల నిద్రిస్తుండటం, ఏసీలు లేని ప్రజలు ఆరుబయట నిద్రిస్తుం డటంతో ఇదే అదునుగా ఈ దొంగలు ఏ సమయంలో ఇళ్లల్లో కి ప్రవేశిస్తారోనని చాలామంత్రి భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు అప్రమత్తమై పెట్రోలింగ్ చేస్తే ప్రజలకు కొంత ధైర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. సంఘటన జరిగిన సెల్ షాప్ ప్రదేశాలను ఎస్ఐ బి. రాము సిబ్బంది ఆరా తీస్తున్నారు.

# కేశవాపురం తొలి సర్పంచ్ పురుషోత్తమరావు మృతి

**- ఎమ్మెల్యే సండ్ర, నున్నా నివాళులు...**

<u>*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*</u>



నమ్మిన సిద్దాంతాల కోసం మార్క్సిస్ట్ పార్టిలోనే ఉండి పోరాటాలు చేస్తూ కేశవాపురం గ్రామపంచాయితీ తొలి సర్పంచ్‌గా ఎన్నికైన యర్వనేని పురుషోత్తమరావు (70) మృతిచెందారు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. సుదీర్ఘ కాలం పాటు సిపిఎం పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన పురుషోత్తమరావు ఓ దశలో పార్టీని విబేధించి, కేశవాపురంలో తన అనుచరురాలిని సర్పంచ్‌గా గెలిపించుకున్నారు. కొన్ని సందర్భాల్లో ముక్కుసూటిగా కూడా వ్యవహరిస్తారనే పేరుంది. ఇటీవల కాలంలో తిరిగి ఎర్రజెండా పార్టీకి అనుకూలంగా ఉంటూ పార్టీని గ్రామంలో బలోపేతం చేస్తున్న తరుణంలో అనారోగ్యానికి గురై మృతిచెందడంలో విషాదం నెలకొంది. కామ్రేడ్ అయిన భక్తి విషయంలో గ్రామంలో దేవాలయాన్ని కూడా ప్రజల భాగస్వామ్యంతో నిర్మించారు. పురుషోత్తమరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఎమ్మెల్యే, నున్నా సంతాపం....

వై. పురుషోత్తమరావు మరణ వార్త తెలియగానే ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా నాయకులు మాదినేని రమేష్, తాతా భాస్కరరావు, మాచర్ల భారతి, శీలం సత్యనారాయణరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహనరావు, పులి కృష్ణయ్య, మన్నేపల్లి అర్జునరావు, మన్నేపల్లి రామారావు, షేక్ నన్నేసాహెబ్, డిసిఎంఎస్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, జట్పిటిసి దిరిశాల ప్రమీల, దుగ్గిదేవర వెంకటలాల్, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, చల్లా నాగేశ్వరరావు, పాటిబండ్ల సత్యనారాయణ, మన్నేపల్లి మల్లిఖార్జునరావు, సర్పంచ్ వనిగళ్ళ అలేఖ్య అశోక్, దిరిశాల దాసూరావు తదితరులు నివాళులర్పించారు.

## సఖినవీడు సర్పంచ్‌కు భారత సేవా రత్న అవార్డు



<u>*ఎర్రుపాలెం ప్రభాతవార్త:*</u>

మండల పరిధిలోని సఖినవీడు గ్రామ సర్పంచ్ యరమల విజయభాస్కర్ రెడ్డికి ప్రైడ్ ఇండియా అవార్డు 2023చే గ్రామంలో ప్రజలకు అందించిన అత్యుత్తమ సేవకు గాను భారత సేవా రత్న అవార్డును ఖమ్మంలో ఆదివారం రాత్రి సంస్థ అధ్యకుడు జి.శ్రీనివాసరావు చేతుల మీదుగా అందింపజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేవరకొండ శిరీష, మాజీ ఏఎంసీ చైర్మన్ చావా రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యకుడు పంబి సాంబశివరావు, నాయకులు యన్నం శ్రీనివాసరెడ్డి, మొగిలి అప్పారావు, రామకోటయ్య, కొండేపాటి సాంబశివరావు, బాలరాఘవ రెడ్డి, పులి శిరీష, సుజాత, ప్రజాప్రతినిధులు తదితరులు అభినందించారు.

## గంగమ్మ తల్లికి హతిరామ్ నాయక్ పూజలు

<u>*కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:*</u>

అడవి మద్దులపల్లి గంగమ్మ తల్లి జాతరలో తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.హతిరామ్ నాయక్ పాల్గొని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. జాతరకు కొంత విరాళంను ఆలయ కమిటికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జర్పల రామారావు, ఓబిసి నాయకులు జాలే శ్రీనుయాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీనునాయక్, బి.వెంకట్‌నాయక్, రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ తల్లి జాతరకు ఎమ్మెల్యే హరిప్రియ రూ.50వేల విరాళం



<u>*కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:*</u>

కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గంగమ్మ తల్లి జాతరకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ రూ.50వేల విరాళంనుఆలయ కమిటికి అందజేశారు. సోమవారం జాతరలో పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విరాళంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బానోత్ సునీత రాందాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, రైతుబంధు సమన్వయ కమిటి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయకమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఆలయకమిటికి చెందిన కాట్రాల మల్లయ్య, కాట్రాల రోశయ్య, కాట్రాల రాంబాబు, భక్తులు, గ్రామస్తులు, యాదవసోదరులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి

-ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ ఏది..?

<u>*కారేపల్లి, ప్రభాతవార్త, మే 15*</u>



సింగరేణి మండలం జైత్రాంతండాలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో జరిగిన ప్రమాదంలో రూ. 50వేల విలువ చేసే ఆవు మృతి చెందింది. విదు య్త్ ట్రాన్స్ పార్మర్ వద్ద సరైన భద్రత లేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. జైత్రాంతండాకు చెందిన బోయపోయిన సూరయ్యకు చెందిన ఆవు మధ్యాహ్నం సమయంలో మేతకు వెళ్లిన క్రమంలో విద్యుత్ షాక్‌కు గురికావడంతో అక్కడి కక్కడే మృతి చెందింది, మాదారంలో రెండురోజుల క్రితం జరిగిన విద్యుత్‌షాక్‌తో ఆరు మూగజీవాలు మృతి చెందిన సంఘటన విదితమే. ఇటీవల కాలంలో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే మండలంలో వరుస ఘటనలతో ఆవులు గెదెలు మృతి చెందుతున్నా విద్యుత్ శాఖ మాత్రం మొద్దు నిద్ర వహిస్తున్నట్లు అర్దమవుతుంది. ఇప్పటికైనా విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించకపోతే మరిన్ని మూగజీవాలు మృతి చెందే అవకాశం ఉంటుంది.

## క్రీడలను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



<u>*వైరా, మే15,ప్రభాతవార్త:*</u>

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీ క్రీడా ప్రాంగణంలో సిఎం కప్ 2023 క్రీడా పోటీలను వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అదేవిధంగా 100, 400 మీటర్ల అథ్లెటిక్స క్రీడల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసిన నంబూరి కనకదుర్గ, ఇంచార్జి ఎంపిడివో శ్రీదేవి, నోడల్ ఆఫీసర్ మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఎంపివో జ్యోత్స్న, ఎస్సై వీరప్రసాద్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సియం కప్ క్రీడా పోటీలు ప్రారంభం



<u>*అన్నపురెడ్డిపల్లి, మే 15, ప్రభాతవార్త*</u>

మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో సోమవారం సియం కప్ క్రీడా పోటీలను తహశీల్దార్ భద్రకాళి, యంపిడిఓ అన్నపూర్ణతో కలిసి యంపిపి సున్నం లలిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానాకి దోహద పడతాయని, అంతే కాకుండా గ్రామీణ ప్రాంతాలలోని ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించటానికి ప్రభుత్వం ఈ క్రీడలను నిర్వహిస్తుందని అన్నారు. ప్రతి క్రీడాస్ఫూర్తితో గెలుపు, ఓటములను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపిఓ షబ్నా, పెంట్లం, తొట్టిపంపు సర్పంచులు, కార్యదర్శులు, పిఇటిలు పాల్గొన్నారు.




## సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాత వార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామంలో సీఎం కప్ ఆటల పోటీలను ఎంపీపీ రేసులక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు సోమవారం ప్రారంబించారు. ఆర్లగూడెంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఆటల పోటీలలో వివిద రకాల 18 నుండి 36 సంవత్సరాల వయస్సు ఉన్న యువతీ యువకులు ఆటల పోటీల్లో పాల్గొననున్నారని, ఖోఖో, వాలీబాల్, ఫుడ్‌బాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంఈవో సున్నం సమ్మయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, పీఈటీలు, పీఈడీలు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సూపర్ ఓవర్‌లో కొత్తపల్లి టీం విజయం

దుమ్ముగూడెం, ప్రభాత వార్త :



మండల పరిధిలోని దబ్బనూతుల గ్రామంలో దబ్బనూతుల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో సోమవారం కొత్తపల్లి వర్సెస్ అంజిపాక టీంలు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన కొత్తపల్లి టీమ్ 8 ఓవర్‌లకు 57 పరుగులు చేయగా 58 పరుగుల విజయలక్ష్యంతో దిగిన అంజిపాక టీం, 8 ఓవర్‌లకు 57 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా చేసింది. అనంతరం ఎంపైర్‌లు సూపర్ ఓవర్‌ను ఆడించగా ఆంజిపాక టీం మీద కొత్తపల్లి టీం విజయం సాధించింది. సూపర్ ఓవర్‌లో అద్భుతమైన బాలింగ్ చేసి రెండు వికెట్లు తీసిన కొత్తపల్లి టీం ఆటగాడు వెంకటేష్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఎంపీటీసీ ధర్మరాజు, దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ పాయం చలపతి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహకులు తోట రమేష్, పలువురు దబ్బనూతుల యువకులు పాల్గొన్నారు.

## కండక్టర్ కుటుంబానికి ఆర్థిక సాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం ఆర్టీసీ డిపోలో కండక్టరుగా పనిచేస్తున్న కే.నాగరాజు గతేడాది మృతి చెందారు. డిపోలో కండక్టర్లు సోమవారం ఆ బాధిత కుటుంబానికి రూ.15వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆ సహాయాన్ని డిపో మేనేజర్ రామారావు చేతులమీదుగా నాగరాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. కండక్టర్లు అందరూ కలిసి తోటి కండక్టర్ కుటుంబానికి ఆర్థిక చేయూత ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరసింహారావు, ఆర్టీసీ సీఐ గౌతమి, ఓపిఆర్ఎస్ వీర వెంకన్న, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ఇసుకాసురులు

**-గడువు ముగిసిన గోదావరి ర్యాంపు నుండి అక్రమంగా ఇసుక తరలింపు**

**-అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి**

**-దళిత హిందూ మాలనాడు వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు**

దుమ్ముగూడెం, ప్రభాత వార్త :






దుమ్ముగూడెం మండలంలోని డబ్ల్యూ.ఎల్.రేగుబల్లి గ్రామం వద్ద ఉన్న గోదావరి నుండి ఇసుక బకాసురులు అక్రమంగా ఇసుకను తరలిస్తూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా ఇసుకను తరలిస్తున్నారని దళిత హిందూ మాలనాడు వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జెట్టి వెంకటరాజు ఆరోపిం చారు. సోమవారం జెట్టి నర్సింహా రావు అధ్యక్షతన ఆ సంఘం సమావే శం డబ్ల్యూ.ఎల్.రేగుబల్లిలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న జెట్టి వెంకటరాజు మాట్లాడుతూ .. రామారావుపేట ఇసుక సొసైటీ కాంట్రాక్ట్ గడువు ముగిసినా గోదావరి నది నుండి రాత్రింబవళ్ళు తేడా లేకుండా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్నారని అట్టి వారిపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండు నెలల క్రితం గడువు ముగిసిన సమయానికి 10 టన్నులు మాత్రమే స్టాక్ ఉందని, ప్రస్తుతం వేల టన్నుల్లో గోదావరి నుండి ఇసుకను అక్రమంగా స్టాక్ పాయింట్ వద్దకు తరలించి అక్రమార్కులు అక్రమంగా ధనార్జనే ధ్యేయంగా ఇసుకను తరలిస్తున్నారని, దీనిపై దుమ్ముగూడెం అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చట్టాన్ని అతి క్రమించి గోదావరి నదులో ఇసుకను అక్రమంగా తోడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని జెట్టి వెంకటరాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జెట్టి వెంకటేశ్వర్లు, భిక్షం జోగారావు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్టైల్ జిమ్ క్రీడాకారునికి బంగారు పథకం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:




మార్చి నెల 26వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన గాలి రామ్మోహన్‌రావు అనే క్రీడాకారుడు బంగారు పథకాన్ని సాధించి ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని బెంచ్ ప్రెస్ 70 కేజీలు, సాట్స్ 70 కేజీలు, డెడ్ లిఫ్ట్ 90 కేజీలు మొత్తం 230 కేజీల బరువెత్తి బంగారు పతకాన్ని సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుడు మాట్లాడుతూ.. భద్రాచలం సిటీ స్టైల్ జీమ్ కోచ్ జీవి రామిరెడ్డి ఇచ్చిన కటోర శిక్షణ వల్లనే తాను ఈ విజయం సాధించినట్లు గాలి రామ్మోహన్‌రావు తెలిపారు. అనంతరం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి మాట్లాడుతూ.. గాలి రామ్మోహన్‌రావు గతంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ఎన్నో బంగారు పథకాలను సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారున్ని రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.మల్లేష్, ఉపాధ్యక్షుడు లాయర్ తిరుమలరావు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వసంతరావు, ట్రెజరర్ భోగాల వీరారెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, రాజకీయ నాయకులు, సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు తదితరులు అభినందించారు.

## వివిధ సమస్యలపై ఐటిడిఏ వినతిపత్రం సమర్పించిన చర్ల గ్రామస్తులు

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని సీ కత్తిగూడెం గ్రామంలో నెలకొన్న అంగన్వాడీ బిల్డింగ్, త్రాగునీరు, రోడ్లు తదితర గ్రామ సమస్యలపై గ్రామస్తులతో కలిసి బిజెపి నాయకులు ఐటీడీఏ భద్రాచలం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఐటీడీఏ అధికారులను కలిసిన వారిలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుంజ సత్యవతి, భద్రాచలం అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బిట్రుగంట క్రాంతికుమార్, వార్డు మెంబర్ పాయం లక్ష్మి, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే మొదటి స్థానంలో ఫలితాలను సాధించిన సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కాలేజీ విద్యార్థులు జి.లోహితరెడ్డి ద్వితీయ సంవత్సరంలో 990/1000 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సుహానా అబ్బ 464/470 సాధించగా, బైపిసి విభాగంలో సమ్మె ఆరా 433/440 సాధించిన సందర్భంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలో ఉత్తమమైన విద్యను ఏజెన్సీ విద్యార్థులకు అందించి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోనే మొదటి స్థానం నిలవడంతో పాటు రాష్ట్రంలోనూ ప్రత్యేకమైన స్థానాన్ని పొందటం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. అనంతరం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ వరప్రసాద్‌బాబు ఎమ్మెల్యే పొదెం వీరయ్యను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, ప్రిన్సిపాల్ మాగంటి రమేష్‌బాబు, ఉపాధ్యాయులు మహమ్మద్ బషీర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హత కలిగిన ఆదివాసీ రైతులకు పట్టా పుస్తకాలు అందించాలి



*దుమ్ముగూడెం, ప్రభాత వార్త :*

దుమ్ముగూడెం మండలంలో అర్హత కలిగిన ఆదివాసీ రైతులకు పట్టా పాస్ పుస్తకాలు అందించాలని ఏపీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర, పర్ణశాల తెల్లం వరలక్ష్మిలు సోమవారం తహసిల్దార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న పట్టాల కొరకు ఆదివాసీలు కార్యాలయం చుట్టూ సంవత్సరాలు తరబడి తిరుగుతున్నారని ఒకే కుటుంబానికి చెందిన వారి భూములకు పరిష్కార మార్గం చూపాలని పర్ణశాల పంచాయతీ పరిధిలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు కరకట్ట కొరకు జరిగే రెండో సర్వేలో భూమిని కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించి అందరికి సమానంగా పరిహారం చెల్లించాలని వారు తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. కరకట్ట నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని వారు తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొర్సా రమేష్, వెంకటేశ్వరరావు, సోడె గంగరాజు, నాగేశ్వరరావు, పలువురు ఆదివాసీ రైతులు పాల్గొన్నారు.

## చిన్నఆర్లగూడెంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, మంచినీటి సమస్య పరిష్కరించాలి



*దుమ్ముగూడెం, ప్రభాత వార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్నఆర్లగూడెం గ్రామంలో ఉన్న సోడివారిగుంపు, కల్లూరివారిగుంపు ప్రజలు ఎదుర్కొంటున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్యలు, మంచినీటి సమస్యలు, రోడ్డు సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద ఆధ్వర్యంలో ఆయా గుంపు ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్‌ను కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నో సంవత్సరాలుగా బీ.కొత్తగూడెం నుండి చిన్నఆర్లగూడెం వరకు రహదారి సమస్య ఉందని ఆ రహదారిని బీటీరోడ్డుగా మార్చి ఆదివాసీలకు రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మంచినీటి సమస్య, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్యను కూడా పరిష్కరించి ప్రభుత్వ పథకాలు, ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని వారు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ, సాయమ్మ, కొమురం భాయమ్మ, కొమురం రూపిణీ, కొమురం సీతాలక్ష్మి, గుండు శాంతమ్మ, మల్లేశ్వరి, రామయ్య, పెనుబల్లి సీతాలక్ష్మి, రాజమ్మ, సీత, పార్వతి, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో రెండు పూరి ఇల్లులు దగ్ధం

*దుమ్ముగూడెం, ప్రభాత వార్త :*



పెద్దకమలాపురం గ్రామానికి చెందిన కంగాల మారయ్య, కంగాల నాగరాజులకు చెందిన పూరిళ్ళు సోమవారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇందులో కంగాల మారయ్యకు చెందిన పూరిళ్ళు అగ్నిప్రమాదానికి గురై సుమారు రూ.2.5లక్షల ఆస్తినష్టం సంబవించింది. అలాగే కంగాల నాగరాజుకు చెందిన పూరిళ్ళు దగ్ధమై సుమారు రూ.3.80లక్షల ఆస్తినష్టం సంబవించింది. పూరి గుడిసెలోని విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఈ అగ్నిప్రమాదం సంబవించినట్లు స్థానికులు భావిస్తున్నారు. దీంతో ఇంట్లో ఉన్న నగదు, బియ్యం, ధాన్యం, వస్తువులు, దుస్తులు, పత్రాలు, అగ్నికి ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న దుమ్ముగూడెం ఆర్.ఐ లక్ష్మయ్య సంఘటన స్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించి ప్రభుత్వ పరంగా వచ్చే సహాయాన్ని బాధిత కుటుంబానికి త్వరిత గతిన వచ్చేలా చర్యలు చేపడతామని బాధిత కుటుంబాలకు హామీ ఇచ్చారు.

## జెడ్.రేగుబల్లిలో ఆయుర్వేద వైద్యశిబిరం



*దుమ్ముగూడెం, ప్రభాత వార్త :*

ఆర్లగూడెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని జడ్.రేగుబల్లి గ్రామంలో సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరం నిర్వహించారు. ఆయుర్వేద వైద్యురాలు డా.ఈసం ఉషారాణి, డా.జయ నేతృత్వంలో గ్రామంలో ఉన్న రోగులను పరీక్షించి ఉచితంగా



మందులు పంపిణీ చేశారు. ఈ యొక్క వైద్యశిభిరంలో 121 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కీలనొప్పులు, బీ.పీ షుగర్, పక్షవాతం, థైరాయిడ్, జలుబు దగ్గు, స్త్రీ సంబంధిత రోగాలకు వివిధ రకాల వ్యాధులకు మందులను పంపిణీ చేశారు. ఇద్దరు రోగులను వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేదిక ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ వైద్యశిభిరంలో సిబ్బంది కందుల వీరభద్రం, విజయ్‌కుమార్, ఆషా కార్యకర్త మరియమ్మ, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సీపీఐ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం నియోజకవర్గం స్థాయి శాఖ కార్యదర్శి మండలాల కార్యవర్గ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యత సమావేశం మంగళవారం భద్రాచలం శివారులోని అక్షయ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే.సాబీర్‌పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, కల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు హాజరుఅవుతారని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పార్టీ నిర్మాణం, భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో కార్యకర్తలను సంసిద్ధం చేసేందుకు, ఇతర నియోజకవర్గ సమస్యలపై ఈ సమావేశంలో చర్చిస్తాం అన్నారు.

## అన్నదాతను మోసం చేస్తే పీడీయాక్ట్

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్

*వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 15:*

వ్యవసాయ దారులను మోసానికి గురిచేసేవారిపై పీడీ కేసులు నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా వీణవంకు చెందిని రవిశెట్టి రవిబిబు వరంగల్ , కరీంనగర్ ఇల్లాలోని రైతన్న నుండి ధాన్యం కొనుగోలు చేసి వారికి ఇవ్వాల్సిన డబ్బులను ఎగవేతకు పాల్పడినందుకు నిందితుడిపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిదిలో పోలీస్ కమిషనర్ తోలిసారిగా పిడీయాక్ట్ ఉత్తర్వులను జారీచేశారు. పోలీస్ కమిషనర్ జారీ చేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ నిందితుడికి సోమవారం కాజీపేట ఏసీపీ కార్యాలయంలో అందజేసి చర్లపల్లి జైలుకి తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడిస్తూ నిందితుడు వరంగల్ కరీంనగర్ జిల్లాల్లో వ్యవసాయ దారుల నుండి సుమారు 6 టన్నుల వరి ధాన్యాన్ని డబ్బులు చెల్లించకుండా డబ్బు ఎగవేతకు పాల్పడటంతో, వ్యవసాయదారులు పోలీసులకు ఇచ్చిన. ఫిర్యాదు ఆధారంగా ఎల్కతుర్తి, ముల్కనూరు, వంగర పోలీస్ స్టేషన్లలో నిందితుడిపై కేసులు నమోదు కావడంతో నిందితుడిపై పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ అయిందని అన్నారు. ఎల్కతుర్తి ఇన్స్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.

## క్రీడల ప్రోత్సాహానికి సీఎం కప్

*నెక్కొండ, మే 15, ప్రభాతవార్త*

విద్యోదయ స్కూల్ గ్రౌండ్‌లో సీఎంకప్ క్రీడా పోటీలను ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్పూరపు శ్రీనివాస్, మా దాసు అనంతలక్ష్మి రవి, ఎండి.పాషా, శైలజ, ప్రభాకర్, స్వాతి, రమేష్, డీఎస్ వెంకన్న, హతిరాం, ప్రవీణ్‌కుమార్, పర్వీన్ పాల్గొన్నారు.

## జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ




*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :*

ఈనెల 29న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ పోస్టర్‌ను భద్రాచలం నియోజకవర్గంలో పొంగులేటి అండ్ తెల్లం క్యాంప్ కార్యాలయం వద్ద భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానుల చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ జాబ్ మేళాను విజయవంతం చేయాలని కార్యకర్తలకు, అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ జాబ్ మేళాకు అనేక ఎంఎన్‌సీ కంపెనీలు హాజరు కానున్నాయని, సుమారు పదివేల వరకు ఉద్యోగ అవకాశాలు ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు కల్పించనున్నారని తెలియపరిచారు. మంగళవారం నుండి భద్రాచలం పొంగులేటి అండ్ తెల్లం క్యాంప్ కార్యాలయం వద్ద రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎండి.నవాబ్, రజినీకాంత్, చుక్క సుధాకర్, ఏసు రెడ్డి, జాస్తి గంగా భారతి, లక్ష్మి కాంతం, ఎస్‌కే.రసూల్ బి, ఎస్‌కే ఫాయజ్, యూత్ నాయకులు గాడి విజయ్, వెంకట్, శ్రీనివాస్, భాను, మురళి, శ్రీను, అజయ్, రామ కృష్ణ మహేష్, శ్రీరామ్, టి.వెంకట్, నాగరాజు, ఎం.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లలో ప్రవేశాలకై విద్యార్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం ప్రభాతవార్త:*



భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో గల 3 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 2023-24 విద్యా సంవత్సరంనకు గాను ఇంగ్లీష్ మీడియంలో మూడవ తరగతి, ఐదవ తరగతి, ఎనిమిదవో తరగతిలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా లాటరీ పద్ధతిలో భర్తీ చేయటకు గాను అర్హత గల గిరిజన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ తరగతిలో 57 సీట్లు, ఐదవ తరగతిలో 29 సీట్లు, 8వ తరగతిలో 29 సీట్లు, మొత్తం 115 సీట్లు కలవని ఆయన అన్నారు. దరఖాస్తులు చేసుకునే గిరిజన విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000, పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000 అర్హులని ఆయన అన్నారు. దరఖాస్తు చేసుకునేవారు సంబంధిత మండల తహసిల్దారు వారి నుండి, మీసేవ ద్వారా జారీ చేయబడిన కులము, ఆదాయము, నివాసము, జనన ధ్రువీకరణ పత్రము, స్టడీ సర్టిఫికెట్(బోనఫైడ్) సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నుండి జారీ చేయబడినవి జతపరిచి, 02 జూన్ 2023 సాయంత్రం 5 గంటలలోపు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం నందు దరఖాస్తు నమూనాలో సమర్పించాలని, దరఖాస్తు చేసుకున్న గిరిజన విద్యార్థులకు జూన్ 7 2023 నాడు లాటరీ నిర్వహించబడునని, లాటరీలో ఎంపిక కాబడిన వారికి 15 జూన్ 2023 నాడు కౌన్సిలింగ్ నిర్వహించబడునని, పూర్తి వివరములకు ఉపసంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం నందు సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## బట్టా మల్లయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండలంలోని ఉప్పుసాక గ్రామానికి చెందిన రాఘవేంద్ర ఆపరేషన్ కొరకు రక్తం తక్కువగా ఉందని తెలియడంతో వైద్యం నిమిత్తం తక్షణ రక్తం అవసరం ఏర్పడటంతో ఎమర్జెన్సీగా ఏబీ+ పాజిటివ్ బ్లడ్ కావాలని తెలపగా వెంటనే పేషెంట్ తాలూకావారు బట్టా మల్లయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్ ఆర్గనైజేషన్ వారిని సంప్రదించగా ట్రస్ట్ సభ్యుడు బట్టా విజయ్ గాంధీ యువసేన ముఖ్య అనుచరుడు అయిన గుండె సాయికిరణ్ అత్యవసరంగా ఏర్పాటు చేసి భద్రాచలం నిఖిత హాస్పిటల్‌కి పంపించి సదురు పేషెంట్‌కి రక్తాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బట్టా మల్లయ్య మెమోరియల్ చారిటబుట్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బట్టా విజయ్ గాంధీ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని సేవల్లోనూ రక్తదానం ఎంతో విలువైనదని, అందుకు సంబంధించిన బ్లడ్ డోనర్ గుండె సాయి కిరణ్‌ను అలాగే ట్రస్ట్ కోసం అహర్నిశలు పాటుపడే ఆర్గనైజింగ్ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

---------------------------------------------------




# డాక్టర్ బసంతి నిర్లక్ష్యం కారణంగా నష్టపోయాం

## - మాకు న్యాయం చేయండి

*కొత్తగూడెం టౌన్, మే 15 - ప్రభాతవార్త:*
కొత్తగూడెంలో డాక్టర్ బసంతి నిర్లక్ష్యం కారణంగా శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టపోయిన తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను బాధితులు కోరారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... పాల్వంచకు చెందిన పెద్ది శ్రీనివాసరావు తన భార్య కల్పనకు అనారోగ్యం కారణంగా 04.11.2016 రోజు ఉదయం సుమారు 9 గంటలకు కొత్తగూడెంలోని గణేష్ నర్సింగ్ హోం నిర్వాహకురాలు డాక్టర్ బసంతి నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ అయిన 4వ రోజుకు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లగా మొదట ఖమ్మం ఆస్పత్రికి, తర్వాత రెండు రోజులకు





హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకుపోయి వైద్యం చేయించాల్సి వచ్చింది. అందువల్ల శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా చాలా ఇబ్బంది పడ్డాము. ఈ విషయంపై 02.12.2016న కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. సుమారు నాలుగు సంవత్సరాల అనంతరం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని కన్స్యూమర్ ఫోరంలో మార్చి 2020లో కేసు పెట్టాము. కేసు నంబర్ 94/2020. ఈ క్రమంలో కన్స్యూమర్ ఫోరం వారి పిలుపు మేరకు 21.3.2020 రోజున డాక్టర్ బసంతి, తాను వెళ్లాము. ఫోరం వారు కౌన్సిలింగ్ చేసి నష్టపరిహారంగా రూ.6 లక్షలు డాక్టర్ బసంతి ఇచ్చేందుకు అంగీకరించి నా భార్య కల్పన పేరును బ్యాంక్ చెక్ ఇచ్చారు. కన్జూమర్ ఫోరం వారు కొత్తగూడెం పోలీస్ స్టేషన్‌లో డాక్టర్ బసంతిపై పెట్టిన కేసు ఉపసంహరించుకోవాలని, ఆ కేసు కాపీని తీసుకొని వచ్చి ఇస్తే ఈ చెక్ ఇస్తామని చెప్పారు. మరుసటి రోజు నుంచి కరోనా లాక్‌డౌన్ కారణంగా కాలయాపన జరిగింది. ఆ చెక్కు కాలపరిమితి కూడా ముగిసింది. ఈ విషయంపై ఫోరం వారు మరలా డాక్టర్ బసంతి నుంచి మరలా వేరే చెక్కు తీసుకున్నారు. ఇప్పుడు డాక్టర్ బసంతి కేసు ఉపసంహరణ చివరి దశలో ఉండగా మాట మార్చి మీరు ఏమీ చేసుకుంటారో చేసుకోండి అంటున్నారు. దీంతో 2వ సారి ఇచ్చిన చెక్కు కాలపరిమితి కూడా ముగిసింది. ఈ విషయం కన్స్యూమర్ వారిని అడిగితే డాక్టర్ బసంతి స్పందించడం లేదు కనుక తాము ఏమీ చేయలేము, ఎవరినైనా లాయర్ ద్వారా మీకు హైకోర్టుకు వెళ్లమంటున్నారు. హకోర్టుకు వెళ్లే పరిస్థితుల్లో తాము లేమని, తమయందు దయ ఉంచి ఇన్ని రోజులు డాక్టర్ బసంతి కాలయాపన చేసి తనను, తన భార్యను శారీరకంగా, మానసికంగా, ఆరినతకంగా ఇబ్బందులకు గురి చరేసి తనకు అన్యాయం, మోసం చేస్తున్నారని, డాక్టర్ బసంతిని విచారించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రేషన్ బియ్యం పట్టివేత

*లక్ష్మీదేవిపల్లి, మే 15 - ప్రభాతవార్త:*



మండలంలోని హేమచంద్రాపురం గ్రామంలో ఒక ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 36 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పట్టుకొని లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై విచారణ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సై ప్రవీణ్ తెలిపారు.

## ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా టాప్ నంబర్లు కలిగి ఉండాలి

*పాల్వంచ క్రైం, మే 15 - ప్రభాతవార్త:*



ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా తమ ఆటోలపై టాప్ నంబర్లు ఏర్పాటు చేసుకోవాలని పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. సోమవారం పాల్వంచ మండలం యానంబైలులో టాప్ నంబర్ల ఆవశ్యకతపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. డ్రైవర్లు తమ ఆటోలకు నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా యువకుడి సినిమా ప్రదర్శన

*పాల్వంచ, మే 15 - ప్రభాతవార్త:*
హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జిల్లా యువకుడి జాలి లేని రాక్షసివే సినిమాను ప్రదర్శించారు. పాల్వంచకు చెందిన ఆర్ఆర్ రాక్‌సాయి కీర్తిసింగ్, డీ 10 టైటిల్ విన్నర్ సాకేత్ రాజు శ్రావ్య, హీరో హీరోయిన్లుగా చేశ్యారు. ఇంకా ఆవేశం స్టార్ నరేష్, తేజ డాన్సర్, చరణ్‌యశ్రీ, రాకీ, చిరంజీవి, ఆంజనేయులు, కరుణాకర్, జునైద్ జున్ను, శ్రీను, నరేంద్ర, మౌనిక, ఫణి, కోటి, కంట్రోల్ మేనేజర్ కావ్యశ్రీ, చింతమళ్ల నాగరాజు, చాయాగ్రహం ఉదయ్ కుమార్, సంగీతం దర్శకుడు గోపీనాథ్, కొండ, కో డైరెక్టర్ కలిదిండి నాని, దర్శకత్వం వినికొండ రంజిత్‌కుమార్ వహించిన చిత్రాన్ని తొలిసారి ప్రదర్శించారు. ప్రతీ ఒక్కరి అభినందనలు తెలిపారు. త్వరలో అధికారికంగా చిత్ర యూనిట్ జాలిలేని రాక్షసివే సినిమాకు సంబంధించిన ట్రేలర్ విడుదల చేస్తామని అన్నారు.



## పోడుభూముల సమస్యలు పరిష్కరించాలి

*పాల్వంచ, మే 15 - ప్రభాతవార్త:*



జిల్లా ఏజెన్సీ ఏరియా ప్రాంత సమస్యలపై, పాల్వంచ, ములకలపల్లి, భద్రాచలానికి సంబంధించిన వివిధ రకాల భూ సమస్యలు, పోడు భూములపై ఆదివాసీల సమస్యలపై జాతీయ ఎస్టీ కమిషన్ ఆనంద్ నాయక్‌ను ఆదివాసీ సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. ఆదివాసులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలు, తప్పుడు కేసులను వివరించారు. ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలు సక్రమంగా అమలు జరగడం లేదని, ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరారు. కన్నారాజు, సోయం సత్యనారాయణ, ఊకె ముక్తేశ్వరరావు, బాడిశ బిక్షం, చిన్నారి, గనిబోయిన శ్రీను, సుధీర్‌లు పాల్గొన్నారు.

## సిఎం కప్ ఆటల పోటీలను విజయవంతం చేయాలి

### - ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు

*మేళ్ళచెరువు మే 15 ప్రభాతవార్త*
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో సోమవారం మండలస్థాయి సిఎం కప్ ఆటలపోటీలను ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లా డుతూ అన్ని గ్రామాల నుండి యువ పురుషులు, యువ మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఆటల పోటీలను వి జయవంతం చేయాలని పిలుపునిచా ్చరు. మేళ్ళచెరువు మండలం నుండి జిల్లాస్థాయి ఆటల పోటీలకు, రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు భారీ సంఖ్యలో పాల్గొనే విధంగా ఎంపిక కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాజేంద్రబాబు, రషీద్, ఉపేందర్, రామకృష్ణ, నారాయణరెడ్డి, నాగుల్‌మీరా, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పద్మ, పవన్‌కుమార్, గు రవారెడ్డి, రవీ ంద్రతోపాటు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు పాలీసెట్ ప్రవేశ పరీక్ష

*చుంచుపల్లి, మే 15 - ప్రభాతవార్త:*
పాలీసెట్ 2023 ప్రవేశ పరీక్ష ఈ నెల 17వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు కొత్తగూడెం పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముని నాయక్ తెలిపారు. నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతించమని అన్నారు. కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, సత్తుపల్లి, భద్రాచలంలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## ఘనంగా బంగారు మైసమ్మ ఆయుధపూజ

*దామరచర్ల మే 15 ప్రభాతవార్త*
మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో ప్రసిద్దిగాంచిన బంగారు మైసమ్మతల్లి జాతరలో చివరి ఘట్టమైన ఆయుధపూజకార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జాతరలో ప్రత్యేకంగా వినియోగించిన ఆయుధాలకు శాస్రోక ్తంగా పూజలు నిర్వహించి మళ్లీ జాతర వరకు యధాస్థానంలో నిక్షేపం చేశారు. ఈ కార్య క్రమంలో వంశపారంపర్య పూజారులు, ఆలయ చైర్మన్ ధీరావత్ భాష్యనాయక్, ఈవో గుజ్జుల కొండారెడ్డి, మాజీ చైర్మన్ పాచ్యునాయక్, మహాంకాళి సైదులు, అచ్చనపల్లి నాగయ ్య, మహాంకాళి లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సిఎం కప్ క్రీడలు

*దామరచర్ల మే 15 ప్రభాతవార్త*



గ్రామీణ క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సిఎం కప్‌క్రీడలు ఏర్పాటు చేయడం జరిగిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస్కర్‌రావు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పలు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములను స్పోర్టివ్‌గా తీసుకోవాలని, క్రీడల వలన స్నేహభావం, శారీరక ధారుఢ్యం పెంపొందుతాయన్నారు. ఎంపిపి ధీరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు ల లితా హాతీరాం, మండలపార్టీ అధ్యక్షుడు దుర ్గంపూడి నారాయణరెడ్ ్డి, దారగాని వెంకటేశ్వర్లు, ఎంపిడివో జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల కోసం పోరాడే వారికి అవకాశం ఇవ్వండి

- సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పోరాటం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



చుంచుపల్లి, మే 15 - ప్రభాతవార్త: నియోజకవర్గంలో ఏ చిన్న సమస్య వచ్చినా ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడేది ఒక్క బీఎస్పీ పార్టీయే అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం మండలంలోని చుంచుపల్లి తండాలో పాదయాత్ర నిర్వహించి ప్రతీ రోజు వెయ్యి మందిని కలిసే కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై ఏ ఒక్క పార్టీ పోరాటం చేయడం లేదని, ప్రతీ సమస్యను భుజాన వేసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీ అని అన్నారు. పార్టీలను చూసి ఓట్లు వేసే రోజులు పోయాయని, అది మంచి సంప్రదాయం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్, భూక్యా శంకర్, రవికుమార్, రూప్‌సింగ్, హరికృష్ణలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ విజయం పట్ల సంబురాలు

కొత్తగూడెం టౌన్, మే 15 - ప్రభాతవార్త:



కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం పట్ల ఐఎన్‌టీయూసీ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. సత్తుపల్లి జేవీఆర్‌వోసీలో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్బర్ట్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

చండ్రుగొండ, మే 15 - ప్రభాతవార్త:



చండ్రుగొండలోని క్రీడా ప్రాంగణంలో సోమవారం మండలస్థాయిలో ఏర్పాటు చేసిన సీఎం కప్ పోటీలను ఎంపీపీ బానోత్ పార్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. యువత అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దారా వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రేవతి, ఎంఈవో సత్యనారాయణ, పీఈటీలు, ఎంపీవో తోట తులసీరాం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండల స్థాయిలో 16వాలీబాల్ టీంలు, 8 ఖోఖో టీములు పోటీలకు హాజరయ్యాయి. వేసవికాలం కావడంతో వడగాల్పులు బాగా వీస్తున్న కారణంగా క్రీడాకారులు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల్లోపు ముగించుకోవాలని ఎంపీడీవో రేవతి కోరారు.

## నేటి నుంచి సీఎం కప్ పోటీలు

చుంచుపల్లి, మే 15 - ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆదేశానుసారం చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా కార్యక్రమాన్ని మండలంలో 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మంగమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 15 నుంచి 36 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన యువతీ యువకులు అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర ఆటల పోటీల్లో పాల్గొనాలని అన్నారు. ధన్బాద్‌లో ఉన్న సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుంచి ఈ పోటీలు జరుగుతాయని, ఆసక్తి ఉన్న వారు తమ ఆధార్‌కార్డును తీసుకొచ్చి పోటీల్లో పాల్గొనాలని చెప్పారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

కొత్తగూడెం క్రైం, మే 15 - ప్రభాతవార్త:



కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపానికి గురైన వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. దుర్గన్‌బస్తీకి చెందిన కోరి శ్రీకాంత్ అతిగా మద్యం సేవించేవాడు. అయితే భార్యాభర్తల మధ్య గొడవలు జరగడంతో ఐదు నెలల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మద్యానికి బానిసైన శ్రీకాంత్ మద్యం సేవించి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## స్పెషల్ అధనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మృతికి సంతాపం

కొత్తగూడెం లీగల్, మే 15 - ప్రభాతవార్త:



ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు, కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమ్మరి రామారావు మృతికి కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ ఆధ్వర్యంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన సేవలను కొనియాడారు. సౌమ్యుడు స్నేహశీలి తన పని తాను చేసుకొని వెళ్లేవాడు అని కితాబిచ్చారు. కొత్తగూడెం న్యాయవాదులు తమతమ విధులకు హాజరు కాకూడదని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో దుండ్ర రమేష్, పిట్టల రామారావు, సంతోష్‌లాల్ సాహు, కటకం పుల్లయ్య, లక్కినేని సత్యనారాయణ, గాజుల రాంమూర్తి, గడదేశి కాంతయ్య, సింగ్ ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## సీఎం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్

కొత్తగూడెం టౌన్, మే 15 - ప్రభాతవార్త: సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను సింగరేణి కార్మికులకు వెంటనే అమలు చేయాలని, సొంతింటి పథకం, మారు పేర్లు, సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) కార్యదర్శి, జేబీసీసీఐ ట్రస్టు బోర్డు మెంబర్ మాధవ్ నాయక్, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్‌లు అన్నారు. శనివారం ఆర్‌సీహెచ్‌పీలో జరిగిన పిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నీట మూటలేనని, ప్రతీ కార్మికులకు 250 గజాల స్థలం ఇవ్వాలని, కోలిండియా లాంటి దేశంలో అతిపెద్ద బొగ్గు రంగ సంస్థనే గత ఏడాది ఆర్థిక విషయాలని తెలియజేస్తూ రూ.28 వేల కోట్ల లాభాలు సాధించినట్లు ఆడిట్ రిపోర్టు ద్వారా తెలియజేసిందని, సింగరేణి సంస్థ కూడా తెలియజేయాలని అన్నారు. పిట్ సెక్రటరీ కాదాసి కుమారస్వామి, మొగిలిపాక రవి, దాసరిశ్రీను, ఆనంద్, కొలుగురి శ్రీను, యాకూబ్, ఉద్దీన్, పూర్ణ, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.



## రెజ్లింగ్ వేసవి శిక్షణా శిబిరానికి అధిక స్పందన

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 15 - ప్రభాతవార్త:



జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో త్రీ ఇంక్లైన్‌లోని తెలంగాణ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన రెజ్లింగ్ వేసవి శిక్షణా శిబిరం గత 15 రోజులుగా కొనసాగుతోంది. ఈ శిక్షణ శిబిరంలో సుమారు 50 మంది బాలబాలికలు పాల్గొని శిక్షణ పొందుతున్నారు. రెజ్లింగ్ పోటీలకు అవసరమయ్యే మెళకువలను కోచ్ కాశీహుస్సేన్ వివరిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఎంతో శ్రద్ధతో క్రమం తప్పకుండా ఈ శిక్షణా పోటీలకు పంపిస్తున్నారు.

## ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలి : ఎమ్మెల్యే

కొత్తగూడెం టౌన్, మే 15 - ప్రభాతవార్త: ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలందరూ చల్లగా ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చిట్టిరామవరంలో ముత్యాలమ్మ కొలుపుకు హాజరై తల్లికి పూజలు చేసి దీవెనలు తీసుకున్నారు. ముత్యాలమ్మ తల్లి జాతరలో భక్తులతో కలిసి స్టెప్పులేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్ భూక్యా శ్రీను, బీఆర్ఎస్ నాయకులు లచ్చిరాం, బానోత్ శ్రీను, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నిప్పుల కొలిమి !



### వామ్మో ఇవేం ఎండలు..

### గడప దాటేందుకు జంకుతున్న ప్రజలు

కరకగూడెం,ప్రభాతవార్త:

వేసవి ప్రారంభమైనా..15 రోజులు పాటు అడపా దడపా కురిసిన అకాల వర్షాలకు ఎండల ప్రభావం అంతగా తెలియ లేదు,కానీ వారం రోజుల నుంచి భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.దీంతో రికార్డు స్థాయిలో పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఎండ వేడికి జనం ఉక్కిరి అవుతున్నారు.రోజు రోజుకూ పెరుగుతున్న ఎండలు నిప్పుల కుంపటిని తలపిస్తూ ప్రజలను బేజారెత్తిస్తున్నాయి.ఈ ఏడాది వేసవిలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో భానుడు తన ప్రతాపాన్ని చూపుతుండంతో ఇల్లు దాటి కాలు బయట పెట్టేందుకు ప్రజలు జంకుతున్నారు.ఒకవైపు మండుతున్న ఎండలు..మరోవైపు వడగాలులు..వెరసి జిల్లా వాసులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.క్రమంగా ఎండలు తీవ్రత పెరుగుతూ,గాలిలో తేమ శాతం గణనీయంగా తగ్గిపోయి ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు.రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.ఉదయం 8 గంటలు దాటిందంటే చాలు సుర్రుమంటున్న ఎండ సాయంత్రం 6 గంటలు దాటినా తన బ్రావాన్ని చూపుతోంది.మద్యాహ్నం పూట నిప్పుల కొలిమిలా మారి అత్యవసరమైతే తప్ప జనాలు బయటికు రాలేని పరిస్థితి.ఇక మధ్యాహ్నం నుంచి సాయంత్రం 4 గంటల వరకు భానుడి ప్రకోపం కారణంగా ఎక్కడ చూసినా కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది.వీధి వ్యాపారులు కూరగాయలు అమ్మేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు..

**స్వీయ రక్షణే శ్రీరామరక్ష :** ఎండలు రోజు రోజుకూ పెరుగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉంటేనే మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తప్పని పరిస్థితుల్లో వెళ్లాల్సి వచ్చినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.ఏ మాత్రం అసౌకర్యంగా అనిపించినా వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని చెబుతున్నారు..

**మోగుతున్న ప్రమాద ఘంటికలు :** వాతావరణ శాఖ లెక్కల ప్రకారం ఎండ తీవ్రతల ఆధారంగా ప్రమాదకర స్థాయిని అంచనా వేస్తారు.వేసవిలో 35 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదైతే దానిని సాధారణంగా పరిగణిస్తారు. 35 డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు ఓ మోస్తరు ఉష్ణోగ్రతలుగా గుర్తిస్తారు.జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.40 డిగ్రీల నుంచి 45 డిగ్రీల వరకు ప్రమాధకరంగా భావిస్తారు. అప్రమత్తత అవసరం.ఇక 45 డిగ్రీలు దాటితే దానిని అత్యంత ప్రమాదకరంగా హెచ్చరికలు జారీ చేస్తారు.అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుంటే మంచిది.బయటకు వెళ్లినా తగిన రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

## ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, మే 15 - ప్రభాతవార్త:



ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నరుంచి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమస్య పరిష్కరించాలని ప్రజలు అందజేసిన ధరఖాస్తులను ఆయా శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేస్తున్నామని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, .జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వచ్చిన ఫిర్యాదులన్ని పరిష్కరించాలి

### -పోలీసు అధికారులను ఆదేశించిన కమీషనర్ విష్ణు ఎస్.వారియర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవేన్స్ కార్యక్రమం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చాయి. అదేవిదంగా భూ వివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు, భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్‌ఓ అధికారులకు ఆదేశించారు.

## ఖమ్మం నగరంలో తాపీ వర్కర్స్ కూలి రేట్ల పెరుగుదల

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగర అర్బన్, రూరల్ మండలాలలో ఈనెల 6 నుండి తాపీ వర్కర్స్ కూలీ రేట్లు పెంచమని సమ్మె చేస్తున్నారు. పది రోజులుగా అన్ని నిర్మాణాలు ఆగిపోయాయి. నగరంలో ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి కూలీ రెట్టు పెంచుకునే ఆనవాయితీ గత 50 సంవత్సరాలుగా వస్తున్నది. దానిని అనుసరించి నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడం వలన ఖమ్మం నగరం చుట్టుపక్కల ఉన్నటువంటి నగరాలలో కూలీ రేట్లు అధికంగా ఉండటం వీటన్నిటినీ బేరిజ్ వేసుకొని నగరంలోని తాపీ మేస్త్రీల జేఏసీ ఐదు సంఘాలు సోమవారం సమావేశమై తాపీ వర్కర్స్ కూలీరేట్లని సతారికి రూ.950గా, మొగ కూలీకి రూ.670గా, ఆడకూలీకి రూ.650 నిర్ణయించడం జరిగింది. ఈ రేట్లు నేటి నుండి రెండు సంవత్సరాల పాటు అమలులో ఉంటాయని, కావున నగరంలోని భవన నిర్మాణ యజమానులు అందరూ సహకరించగలరని అఖిలపక్షం విజ్ఞప్తి చేసింది. సిఐటియు నుండి ముదాం శ్రీనివాసరావు, దోనోజు లక్ష్మయ్య, అమరబోయిన లింగయ్య, మేడికొండ నాగేశ్వరరావు, గూడ రాంబ్రహ్మం గౌడ్, పోతం సీతారాములు, పోతం విశ్వనాథం, బెల్లంకొండ లింగయ్య, దోమల నాగరాజు, ఎర్ర మల్లికార్జున్, ఎస్కే షఫీ, సారంగి రమణ, ఏఐటియుసి నుండి గాదె లక్ష్మీనారాయణ, సాధు ఇజ్జగిరి, ఇండిపెండెంట్ యూనియన్ నుండి కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ, అనిశెట్టి శంకరయ్య, గుడిపాటి ముత్యాలు, తొట్ట ఎల్లయ్య, నాగటి గోపి, సుంకర వెంకటనారాయణ, శ్రీశైలం, షేక్ దస్తగిరి, గుడిపాటి నాగేశ్వరరావు, బొల్లం యాకయ్య, ఐఎఫ్‌టియు సంఘం నుండి బోడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రోత్సాహం

### -క్రీడలతో మానసిక ఉల్లాసం

### -మణుగూరులో సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మే 15:





రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు అత్యంత ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు జడ్పీ కో-ఎడ్యూకేషన్ హైస్కూల్ నందు జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 17 తేదీ వరకు మండల స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని ఇందులో 15 యేండ్ల నుంచి 36 యేండ్లు వయసున్న ఉన్న యువతీ, యువకులు పాల్గొనేందుకు అర్హులు అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని అన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసిందన్నారు. క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి వారి నైపుణ్యం ప్రదర్శించి అవకాశం కల్పించిందన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన జట్లు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందింస్తున్నాయని అన్నారు. శారీరక శ్రమతో కూడిన క్రీడలు మాసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తున్నాయని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందన్నారు. అన్ని రకాల క్రీడలను అనుకూలంగా పని చేసే క్రీడలకు క్రీడా రంగానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో విజయం సాధించడానికి, దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి పేరు తేవాలన్నారు. క్రీడలు అంటే తనకు ఇష్టమని క్రీడలకు, క్రీడాకారులకు నా వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.80లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. నాలుగు డివిజన్‌లలో మొత్తం రూ.80లక్షలతో వీడీఎఫ్ టెక్నాలజితో నిర్మించిన సీసీ రోడ్లును వారు ప్రారంభించారు. నగరంలోని 43వ డివిజన్ ఎన్ఎస్‌టీ వద్ద రూ.20లక్షలతో, నగరంలోని 8వ డివిజన్ గోపాలపురంలో రూ.20లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లు, 12వ డివిజన్ రాధాకృష్ణ నగర్ నందు రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్‌ను, 13వ డివిజన్ నగర్ కాలనీ నందు రూ.20లక్షలతో నిర్మించిన సీసీరోడ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ డీఈలు రంగారావు, స్వరూప రాణి, నవ్య జ్యోతి, విద్యుత్ ఏడీఈ రమేష్, కార్పొరేటర్‌లు బీజీ క్లైమెంట్, జాన్ భీ, కొత్తపల్లి నీరజ, చిరుమామిళ్ళ లక్ష్మి నాగేశ్వరరావు, కూరకుల వలరాజ్, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, దేవభక్తుని కిషోర్‌బాబు, గొల్లపూడి రాంప్రసాద్, గుగులోత్ మోహన్, సురేష్, తాజుద్దీన్, బర్రి వినయ్, కన్నం ప్రసన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను

# సీతాకోక చిలుకలా చేసుకున్నాం: మంత్రి పువ్వాడ

**-నగరంలోని 1,2,3 టౌన్‌లలో విస్తృత పర్యటన**

**-ప్రజలకు కలిసి వారి సమస్యలు తెలుసుకున్న మంత్రి**

**-అనేక అభివృద్ధి పనుల పరిశీలన, సమస్యలను తక్షణమే పరిష్కారించాలని అధికారులకు ఆదేశాలు**

**-మంత్రి పువ్వాడతో సైకిల్‌పై పర్యటించిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, మేయర్, సుడా చైర్మన్, కార్పొరేటర్లు, అధికారులు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

నాడు గత పాలకుల హయాంలో గొంగళి పురుగులా ఉన్న ఖమ్మంను బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సీతాకోక చిలుకలా మార్చుకున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టిన అనేక పనులు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు సైకిల్‌పై ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లలో పర్యటించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్ అధికారులతో కలిసి సైకిల్‌పై పర్యటించారు. నగర వీధుల్లో తిరుగుతూ పారిశుధ్యం, విద్యుత్ స్తంభాలు, రోడ్డుకు అడ్డుగా ఉన్న హ్యాండ్ బోర్లు, డివైడర్లు, సెంట్రోల్ డివైడర్లలో ఉన్న మొక్కలు, మురుగు కాల్వలు పరిశీలించి అక్కడ అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు మీదుగా బస్టాండ్‌కు చేరుకుని టాయిలెట్స్‌ను పరిశీలించారు. దుకాణదారులతో మాట్లాడి వస్తువుల ధరలు అడిగి



తెలుసుకున్నారు. పలువురు ప్రయాణికులను కలిసి వారి ప్రయాణ వివరాలు, అక్కడ ఉన్న సేవలు, సౌకర్యంపై ఆరా తీశారు. 50 డివిజన్ మామిళ్లగూడెం పెద్ద మార్కెట్‌లోకి వెళ్లి అక్కడ రైతులు, కూరగాయల వ్యాపారులతో మాట్లాడారు. ప్రతిరోజు అధిక మొత్తంలో కూరగాయల వ్యర్థాలు ఆలస్యంగా తొలగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆయా చెత్త తొలగింపు పనులను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పీవీ నర్సింహరావు పార్క్‌ను పరిశీలించారు. టాయిలెట్స్, గ్రీనేరీ, ఓపెన్ జిమ్‌లను పరిశీలించారు. పార్క్‌లో కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో ముచ్చటించారు. బర్హాన్ పురం, బస్ డిపో మయూరి సెంటర్, త్రీ టౌన్ జూబ్లీపుర ప్రాంతాల్లో పర్యటించారు. 46వ డివిజన్‌లో మరమ్మత్తులు కొనసాగుతున్న మయూరి సెంటర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఆయా పనుల వివరాలను ఆర్‌అండ్‌బి శ్యామ్ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణభారతి కళ్యాణ మండపం, తహసిల్దార్ కార్యాలయం, ట్రంక్ రోడ్, కల్వొడ్డు, మోతి నగర్‌లో ముగ్గురు కాల్వను పరిశీలించారు. ఎప్పటికప్పుడు మురుగును తొలగించాలని సూచించారు. 35వ డివిజన్ బురద రాఘవాపురం ఎస్సీ కాలనీలో పర్యటించి స్థానిక గృహాల వారితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఏర్పాటు చేసిన త్రాగునీటి ప్రధాన పైప్ లైన్‌ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. సైడ్ కాల్వలు లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉందని, రోడ్డు శిథిలావస్థలో ఉందని చెప్పగా తక్షణమే ఆయా పనులకు అంచనాలు వేయించి సైడ్ కాల్వలు, రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తపోతన స్ట్రీట్, డాబాల బజార్, గుట్టల బజార్‌లో పర్యటించారు. ప్రజలకు శుద్ధి చేసిన త్రాగునీటి అందించేందుకు, త్రాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం కోసం 32వ డివిజన్ గుట్టలబజార్‌లో మిషన్ భగీరథ పథకం ద్వారా పబ్లిక్ హెల్త్ ఆధ్వర్యంలో నిర్మించిన 2300 కెఎల్ సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను పరిశీలించారు. గుట్టల బజార్, జహీర్ పుర, రాజేంద్ర నగర్, శ్రీనివాస్ నగర్ బ్రిడ్జి మీదగా చర్చ్ కాంపౌండ్, బోనకల్ క్రాస్ రోడ్, చెరువు బజార్, మాణిక్యనగర్, అబ్దుల్ కలాం నగర్ మీదగా మమత రోడ్ వరకు పర్యటించారు. ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వారు నివేదించిన సమస్యలను చేపట్టాల్సిన పనులు, గత పట్టణ ప్రగిలో చేపట్టిన పనుల గూర్చి స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకు సైకిల్‌పై పర్యటిస్తున్నట్టు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. సుమారు రెండు గంటల పాటు ఒకటో పట్టణం, రెండవ పట్టణ ప్రాంతాల్లో పర్యటించారు. రోడ్డు, మురుగు కాలువలు, ఇంకా అభివృద్ధి చేయాల్సిన పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గత నాలుగు సంవత్సరాలలో ప్రజలకు సరైన రీతిలో మౌళిక వసతులు అందుతున్నాయని, అందుకు ప్రణాళిక బద్ధంగా పని చేస్తున్నామని వివరించారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తున్నామన్నారు. ముఖ్యంగా నగరంలో త్రాగునీటి సమస్యను పూర్తిగా అధిగమించామని స్పష్టం చేశారు. నేడు చెత్త సేకరణ అద్భుతంగా జరుగుతుందని, గతంతో పోల్చితే నేడు రోడ్ల మీద చెత్త లేకుండా ట్రాక్టర్‌లు, మిని వ్యాన్‌ల ద్వారా నిర్విరామంగా చెత్త సేకరణ జరుగుతుందన్నారు. మురుగు సమస్యను సైతం పూర్తిగా తొలగించాలనే ఉద్దేశంతోనే డివిజన్‌కు రూ.40లక్షలు కేవలం డ్రైన్స్ నిర్మాణం కోసమే కేటాయించామని అన్నారు. ప్రస్తుతం నిర్మించిన గోళ్ళపాడు ఛానల్ అండర్ గ్రౌండ్ 13 కిలోమీటర్లు ఎలా చేశామో త్వరలో 23 కిలో మీటర్లు మేర అండర్ గ్రౌండ్ డ్రేనేజ్ నిర్మాణం చేయాలని తలచామని, ఆయా పనులకు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అతి త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి సైకిల్‌పై క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్నామని పువ్వాడ తెలిపారు. స్వయంగా పరిశీలించడం ద్వారా ఇప్పటి వరకు చాలా సమస్యలు పరిష్కరించామని చెప్పారు. ప్రజాసమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడమే ఈ పర్యటన ఉద్దేశమని, ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని వివరించారు.

# కాళ్ళ ఫౌండేషన్ దాతృత్వాలు

**-రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గురు మాతృమూర్తులకు ఘన సన్మానం**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

రోటరీ క్లబ్, రోటరీ ట్రస్ట్ నుండి చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను గుర్తించి కాళ్ళ ఫౌండేషన్ వారు రూ.5లక్షల చెక్కును విరాళంగా కాళ్ళ హేమావతి ద్వారా గట్టయ్య సెంటర్ రోటరీ లింబ్ సెంటర్‌లో నగర మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా రోటరీ సభ్యులకు అందజేశారు. కాళ్ళ ఫౌండేషన్ కాళ్ళ వెంకటరామారావు కుమారుడు నడుపుతున్నారని, ఈ ట్రస్ట్‌కు చేదోడు వాదోడుగా ఉంటూ తమ ఫౌండేషన్ ద్వారా ఎల్లవేళల సహాయ సహకారాలు అందిస్తానని



అన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేయర్ మాట్లాడుతూ.. రోటరీ ట్రస్ట్ సేవలు ఎంతో అమోహామని, ఎంతో మంది నిరుపేద జీవితాలకు ఆదర్శంగా నిలబడిందని, కాలు, చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ అవయవాలు అందించడంలో కాను, పేద విద్యార్థుల చదువులకు, మారుమూల ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంలో గాను, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రఖ్యాతలు సాధించుకుందని, ఇలాంటి మరెన్నో సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్, రోటరీ ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్, కాళ్ళ ఫౌండేషన్ చైర్మన్ కాళ్ళ పాపారావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి.జగన్నాథం, కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు, పాషా, కాళ్ళ భద్రి నారాయణ, గన్నపు మురళీరావు, మేకల బిక్షమయ్య, బెజ్జం కొండ బాబూజీ, పసుమర్తి రంగారావు, ఐ.రామకృష్ణ, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.




## వెంకట నారాయణయాదవ్‌కు భారత సేవ రత్న అవార్డు

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ప్రైడ్ ఇండియా అవార్డ్స్ 2023చే భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్ భారత సేవారత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా లాక్డౌన్ సమయంలో ప్రాణాలకు తెగించి పార్టీ ఆధ్వర్యంలో భోజన సదుపాయాలు, వృద్ధులకు మెడికల్ పంపినీ, వలస కూలీలకు వాహన సదుపాయాలు అందించినందుకు, గత ఐదు సంవత్సరాల నుంచి డివిఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తూ ఎండ తీవ్రతకు పాదాచారులు, ప్రయాణికులకు, కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో పాల్గొన్న విద్యార్థులకు ఎంతో మందికి దాహంతీరుస్తున్నందుకు, గుర్తించి ప్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డ్స్ 2023 ఫౌండర్ శ్రీనివాస్‌కి, యాజమాన్యంకు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మేయర్ పునకొల్లు నీరజకి, సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్‌కి, కార్పొరేట్లర్లుకు ప్రత్యేకంగా కృతజ్ఞతుల తెలియజేశారు.

## త్రివేణి వ్యిర్థులను అభినందించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం విద్యావిభాగం,మే 15, ప్రభాతవార్త:

ఎస్ఎస్‌సి ఫలితాలలో త్రివేణి విద్యార్థులు ఘన విజయం సాధించారు. తమ పాఠశాల విద్యార్థులు 56 మంది 10 జీపీఏ, 196 మంది 9.7 కి పైగా జీపీఏ , 479 మంది 9.0 కి పైగా జీపిఏ సాధించారని త్రివేణి విద్యా సంస్థల అధిపతి గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. అలాగే త్రివేణి నుండి 10 కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులు 11, 20 మందికి పైగా 9.8, 36, మంది కి పైగా 9.7,50 మందికి పైగా 9.5 , 66 మందికి పైగా 9,3 79 మందికి పైగా 9.2 శాతం మార్కులతో 100 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 9 జీపీఏ సాధించారు.ఇంతటి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి, కృష్ణవేణి సంస్థల అధిపతి వెంకటేశ్వరరావు, సీఆర్‌వో మురళీ కృష్ణ, ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, అకాడమిక్ ఇంచార్జి అశోక్, చార్లెస్, సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# అన్ని రకాల నిర్మాణాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలి

**-మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(సివిల్) టి.సూర్యనారాయణ**

మణుగూరు, ప్రభాతవార్త, మే 15:



అన్ని రకాల భవన నిర్మాణ పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని జీఎం(సివిల్) టి.సూర్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. తొలుత పర్యటనలో భాగంగా కేసీహెచ్‌పీ, పీకేఓసీ-2 ఎక్స్‌టెన్షన్‌లో నూతనంగా నిర్మిస్తున్న సైట్ ఆఫీస్, బేస్ వర్కుషాపు భవన నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రకాల నిర్మాణాలను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తే బొగ్గు ఉత్పత్తి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించి ఏరియాకు విచ్చేసిన సందర్భంగా ఏరియా జీఎం దుర్గం రాంచందర్ ఆధ్వర్యంలో జీఎం (సివిల్) టి.సూర్యనారాయణను ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్)డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ఏరియా ఇంజనీయర్ ఎం.నర్సిరెడ్డి, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావ్, డీజీఎం(పర్చేస్) శ్రీనివాసమూర్తి, డీజీఎం(క్వాలిటీ) వెంగల్‌రావు, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, ఎసీఈ కిషోర్‌కుమార్, డీవైఎస్ఈ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 15:

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారమే టీబీజీకేఎస్ ధ్యేయం అని ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన సోమవారం పీకేఓసీ-2 ను సందర్శించి అక్కడ పని చేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు ఏరియా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఎండ, వేడి వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మధ్యాహ్నం సమయంలో క్వారీ నుండి పైకి వచ్చి తిరిగి వెళ్లాలంటే ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. అక్కడే లంచ్ చేసేలా అనుమతి ఇవ్వాలని అన్నారు. రక్షణ పేరుతో ఎస్వోపీ నిబంధనలు విధించి అధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారని, ఆ నిబంధనలను సడలీకృతం చేయాలని అధికారులను కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు కృష్ణ, రవిబాబు, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి అధికారిపై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకునిపై చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు ఏరియా జీఎంకు ఏరియా అధికారుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 15:




సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జవహార్ ఖని ఓసీ రక్షణ అధికారి ఇంచార్జి మేనేజర్ శివప్రసాద్‌పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకుడు నాందేడ్ల శ్రీనివాసరెడ్డిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా అన్ని గనులు, డిపార్టుమెంట్లకు చెందిన సింగరేణి అధికారులు సోమవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు డి.లలిత్‌కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ పట్ల అంకిత భావంతో పని చేస్తున్న అధికారి శివప్రసాద్‌పై దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డ్యూటీలో తమ ఆటలు సాగటం లేదనే నెపంతో శివప్రసాద్‌పై బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీనివాసరెడ్డి దుర్భాషలాటడంతోపాటు ఇంటికి వెళ్లి బెధిరించి భౌతిక దాడికి పాల్పడటం దారుణమైన చర్య అన్నారు. ఈ దాడిని సింగరేణి ఏరియా అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. శ్రీనివాసరెడ్డిపై చర్యలు తీసుకోకపోతే సింగరేణి అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. అధికారుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే చర్యలు ఎవరూ చేపట్టిన వారిపై కఠిన చర్యలు ఉండాలని, ఎవరిపై అధికారులకు వ్యక్తిగత ద్వేశాలు ఉండవని, సంస్థ అభివృద్ధి కోసమే పని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు లక్ష్మీపతిగౌడ్, జేవీ రమణ, శ్రీనివాసచారి, నర్సిరెడ్డి, రమేష్, వెంగల్‌రావు, రాంబాబు, అనురాధ, సంధ్యారాణి, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, లింగబాబు, నర్సింహస్వామి, సుదర్శన్‌రెడ్డి, సురేష్, రాజశేఖర్, షబ్బీరుద్దీన్, మదార్‌సాహెబ్, భాంగ్య, కళ్యాణ్‌రామ్, మధుసూధన్, మధుబాబు, రామేశ్వర్, నబి, సతీస్‌కుమార్, అన్ని గనుల, డిపార్టుమెంట్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉద్యోగ,కార్మిక సమాఖ్య నిర్వహణ కార్యదర్శిగా గడ్డం రమేష్

అశ్వాపురం,మే15,ప్రభాతవార్త.



జాతీయ ఉద్యోగ,కార్మిక సమాఖ్య నిర్వహణ కార్యదర్శిగా మణుగూరు భారజల కర్మాగార సైంటిఫిక్ అసిస్టెంట్స్ అండ్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం రమేష్‌ను ఎన్నుకున్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఈ నెల 12,13తేదీలలో జాతీయ ఉద్యోగ,కార్మిక సమాఖ్య సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు ముఖ్య అతిధులుగా జాతీయ సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎకె పద్మనాభన్ హాజరై కార్మికులపై జరుగుతున్న దాడిని తిప్పికొడుతూ కార్మికులకు రక్షణగావున్న కార్మకచట్టాలను కాపాడుకునేందుకు సమిష్టి పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. సమాఖ్య సెక్రటరీ ఆర్ ఎన్ పరాశర్ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాల్సిన అవసరం మరియు 8వ వేతన సవరణ సంఘం ఏర్పాటుకై పోరాడాల్సిన పరిస్థితులను వివరించారు. నూతన కార్యవర్గంలోకి అణుశక్తి విభాగంనుండి అణుశక్తి ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఎ శ్రీధరన్‌ను సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

# వృద్ధులకు పాలు, పండ్లు,రొట్టెలు పంపిణీ

అశ్వాపురం,మే15,ప్రభాతవార్త




అశ్వాపురం ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం మాజీ ఉపాధ్యక్షుడు,మానవీయ వృద్ధాశ్రమం అధ్యక్షుడు వాసిరెడ్డి రమేష్‌బాబు 51వ పెళ్ళిరోజును పురస్కరించుకొని సోమవారం సీతారామపురం మానవీయ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పాలు, పండ్లు, రొట్టెలు అందజేసి,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ఉపాధ్యక్షుడు దైదా నారాయణరెడ్డి,ప్రధాన కార్యదర్శి కమటం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన ప్రభుత్వ విఫ్ రేగా

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్, పినపాక శాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు మండలంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం గ్రామానికి చెందిన అనుమాటి శివయ్య, పుష్ప దంపతుల కుమార్తె అనూష నిశ్చితార్థ వేడుకకు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వెంకట్రావుపేట గ్రామానికి పొనగంటి వెంకటస్వామి(80) ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. వెంకటస్వామి దశదినకర్మలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేగ్రామానికి చెందిన రెడ్డబోయిన రమేష్(38) ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మృతి చెందడంతో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. జానంపేట గ్రామంలో జెన్ మెన్స్ జిమ్ సెంటర్‌ను విఫ్ రేగా కాంతారావు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే సరైన భోజన నియమాలు పాటిస్తూ, ప్రతి ఒక్కరు ఉదయం సాయంత్రం నడకలో వ్యాయామం చేయాలని, వ్యాయామం దేహ దారుఢ్యం క్రీడా వ్యాయామాల కోసం కొంత సమయాన్ని కేటాయించుకొని తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని, ముఖ్యంగా యువత బాడీ బిల్డింగ్ మెయింటినెన్స్ చేయాలని, భవిష్యత్తులో మంచి ఆరోగ్యంతోపాటు జీవన ప్రమాణ స్థాయి పెరుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ఎంపీపీ గుమ్మడి గాంధీ, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డి, జెడ్పిటిసి దాట్ల సుభద్రాదవేవి వాసుబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ పటేల్ భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రవిశేఖర్ వర్మ, బత్తుల వెంకటరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొల్లేటి భవాని శంకర్, వాసుబాబు, బుల్లిబాబు, బెడద సురేందర్, సత్యనారాయణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి నరసింహారావు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# దసరా ఉత్సవాల నిర్వహణకు అవకాశం ఇవ్వండి




**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలో దసరా ఉత్సవాలను నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించాలని డోర్నకల్ బిషప్ రెవ.పద్మారావును ఇల్లెందు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌండ్ కోరారు. సీఎస్ఐ మిషనరీ స్కూల్ గ్రౌండ్‌లో సువార్త ఉజ్జీవ మహాసభల ముగింపు సందర్భంగా సోమవారం ఆయన హాజరై మాట్లాడారు. కుల, మతాలకు అతీతంగా ఎన్నో ఏళ్ల నుంచి దసరా ఉత్సవాలకు మిషనరీ స్కూల్ గ్రౌండ్ వేదికగా మారిందన్నారు. పాలకుల లోపమా, అధికారుల లోపమా తెలియదు కానీ గత సంవత్సరం దసరా ఉత్సవాలు ఇక్కడ నిర్వహించుకోలేక పోయామన్నారు. బొగ్గుట్ట ఏర్పడిన దగ్గర్నుండి మిషనరీ స్కూల్ గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు, షావలు కొలువుతీరుతూ అన్ని వర్గాల ప్రజలు పండుగను జరుపుకునే వారు అన్నారు. తండ్రి లాంటి బిషప్‌ను కోరేది ఒక్కటే నని దసరా ఉత్సవాలను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకునేందుకు నిర్ణయం తీసుకొని అనుమతి ఇవ్వాలని మడత కోరారు. అనంతరం బిషప్ పద్మారావు దంపతులను మడత వెంకట్‌గౌడ్ దంపతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రూప్ ఛైర్మన్ ఫ్రాంక్లిన్, గ్రూప్ సెక్రటరీ అగస్టిన్ ప్రేమ్‌రాజ్, ట్రెజరర్ తోకల యేసురత్నంలు పాల్గొన్నారు.

# మల్ల యోధుల న్యాయ పోరాటానికి మద్దతు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** ఢిలీలో మహిళ మల్లా యోధులు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతుగా ఇఫ్టూ జాతీయ కమిటీ 2023 మే 15న మద్దతుగా ఆందోళన చేయాలని పిలుపు నిచ్చిందని ఇఫ్టూ జిల్లా నాయకులు డి.ప్రసాద్, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఢిల్లీలో మహిళ మల్లా యోధులు చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతుగా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లిలోని సింగరేణి కాలనీలో నిరసన, బ్యాడ్జీలు ధరించి మాట్లాడారు. అంతర్జాతీయ పోటిల్లో పథకాలను సాధించిన మహిళ మల్లయోధులను (రెజ్లర్లను), రెజ్లింగ్ ఆఫ్ ఇండియా ఫెడరేషన్ అద్యక్షులు లోక్ సభ సభ్యులు బ్రిజ్ భూషణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని పిర్యాదులు చేసిన ఆందోళన చేస్తే కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు అన్నారు. డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళా రెజ్లర్లపై ఈ నెల మూడవ తేది రాత్రి పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోకుండా బాధితులపైనే పోలీసులు విరుచకపడడం బిజేపి ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేస్తుందన్నారు. బిజేపీ ప్రభుత్వం నేరస్తులకు అండగా నిలవడం సిగ్గుచేటన్నారు. బేడిబచావో బేటి పడావో అనే మోడి మాటాలు నీళ్ల మూట లేనని నిర్ధారణ అయిందన్నారు. బాధితుల్లో




మైనర్లు ఉండటం వల్ల వెంటనే ఫోక్సో చట్టం కింద నిందితుడిని అరెస్టు చేసి సమగ్ర దర్యాప్తు చేసి నేరస్తులను కఠినంగా శిక్షించాలని, మహిళ క్రీడాకారులకు రక్షణ కల్పించాలని, లేనిచో దేశ జనాభాలో సగభాగమైన మహిళల కోపాగ్నికి బలికాక తప్పదని ప్రభుత్వంను హెచ్చరించారు. కార్యక్రమంలో నాగమణి, జ్యోతి, రమణ, శారధ, యర్రమ్మ,గణేష్, శివయ్య పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి

**టేకులపల్లి,ప్రభాతవార్త:** నేడు తహాశీల్ధార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణి చేయనున్నట్లు తహాశీల్ధార్ వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే



**టేకులపల్లి,ప్రభాతవార్త:** మండలంలోని సులానగర్ గ్రామంలో బిఆర్ఎస్ మండల నాయకులు కుమ్మరి గురవయ్య గత కొన్ని రోజుల క్రీతం ద్విచక్రవాహనం ఆదుపుతప్పి కింద పడి గాయాలైన విషయం తెలుసుకున్న శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి వివరాలు సోమవారం తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వరప్రసాద్, స్థానిక ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య, నాయకులు బానోత్ కిషన్‌నాయక్, చీమల సత్యనారాయణ, బర్మావత్ శివకృష్ణ, బానోత్ రవి, గుగులోత్ కృష్ణ, కుమ్మరి కిరణ్, కొట్టే సురేష్, పృధ్వీ తదితరులు ఉన్నారు.

## ఇంధన కొరతను నివారించాలి

**గుండాల, మే 15 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని గిరిజన ఫిల్లింగ్ స్టేషన్‌లో పెట్రోల్, డీజిల్ కొరతతో వాహన దారులు అనేక ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సోమవారం ఆటోలతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం లాలయ్య మాట్లాడుతూ మండలంలో పెట్రోల్, డీజిల్ గత కొంత కాలంగా జిసిసి బంక్‌లో కొరత ఉండటంతో దుక్కులు దున్నే రైతులు, వాహన దార్లు ఇబ్బందులకు గురౌతున్నారని అధిక ధరలు వెచ్చించి పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ మారుమూల ప్రాతంలో ప్రజలు పెట్రోల్, డీజిల్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంలో ఐటిడిఎ ఆధ్వర్యంలో ఫిల్లింగ్ స్టేషన్‌న్ను ఏర్పాటు చేసి ఇప్పుడు సంబంధిత అధికార్లు పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. సంబంధిత అధికార్లు బంక్‌లో పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మొక్క నరి, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి


**టేకులపల్లి,ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్య రాథ, స్థానిక సర్పంచ్ బానోత్ విజయలు సూచించారు. మండలంలోని మొక్కంపాడు పంచాయతీలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు కంటి పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాలోత్ రాందాస్, గ్రామ పెద్దలు బానోత్ వాలునాయక్, గ్రామస్తులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కొరతను నివారించాలి

**గుండాల, మే 15 ప్రభాతవార్త :**



మండలంలోని జిసిసి ఫిల్లింగ్ స్టేషన్ నందు పెట్రోల్, డీజిల్ కొరతను నివారించాలని భద్రాచలంలోని పివో కార్యాలయంలో సోమవారం మండల ప్రజాప్రతినిధులు జడ్‌పిటిసి రామక్క, ఎంపిపి ముక్తి సత్యంలు వినతి పత్రాన్ని అందజేసారు. గత 20 రోజులుగా స్థానిక పెట్రోల్ బంక్‌లో పెట్రోల్, డీజిల్ దొరకక పోవడంతో రైతులు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. మండలంలోని బంక్‌లో గతంలో ఇలాంటి పరిస్థితి లేదని ఇప్పుడు ఎందుకు ఇలా జరుగుందో సంబంధిత అధికార్లతో విచారణ చేపట్టాలని మొమోరండాన్ని అందజేసినట్టు తెలిపారు. అధికార్లు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కల్తి రాజేశ్వరి, పర్షక పద్మ, గుండాల సర్పంచ్ కోరం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.




## గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్‌మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్‌మెంట్ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్న వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ రియంబర్స్మెంట్ కొరకు నిర్దేశించిన ప్రొఫార్మాతో 31.05.2023లోపు వడ్డీ వివరాలతో కూడిన దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అట్టి దరఖాస్తులు పరిశీలన అనంతరం యాజమాన్యం తీసుకునే నిర్ణయం మేరకు అర్హత కలిగిన ఉద్యోగులకు వడ్డీ రియంబర్స్మెంట్ సంబంధిత ఉద్యోగి జీతం ద్వారా చెల్లిస్తారని తెలిపారు. కొత్తగా గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్మెంట్ పథకం ద్వారా రాయితీ పొందాలనుకునే ఉద్యోగులు తమ దరఖాస్తులను ప్రత్యేక ఫారంలతో గృహ రుణం సంబంధిత బ్యాంకు ద్వారా జారీ చేయబడిన సంవత్సరం లోపు దరఖాస్తులను సంబంధించిన గని, విభాగం కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## రక్షణాధికారిపై దాడి అమానుషం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీలో యాక్టింగ్ మేనేజర్ శివప్రసాద్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జీఎం ఎం.షాలేమురాజుకు వినతి పత్రం అందజేశారు. విధుల్లో ఉన్న అధికారిపై దాడి చేయడం అమానుషమని తెలిపారు. దాడిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జీఎంను కోరారు. కార్యక్రమంలో సింగరేణి బీసీ అసోసియేషన్ ఫౌండర్ పంజాల శ్రీనివాసరావు, ఏరియా అధ్యక్షుడు పి.పూర్ణచందర్, ఉపాధ్యక్షులు బండారు కోట సాంబయ్య, కార్యదర్శి ఎస్వీఎస్ఎన్ రాజు, రక్షణాధికారి శివప్రసాద్, ఏరియా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, పర్సనల్ మేనేజర్, కేవైసీపర్సనల్ మేనేజర్ కృష్ణ, వర్క్‌షాప్ ఇంజనీర్ పవన్‌లు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



టేకులపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ భూక్య రాథ సోమవారం ప్రారంభించారు. ఎంపీపీ భూక్య రాథ మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, మనిషి జీవితంలో విద్య ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమని సరైన సహాకారం శిక్షణ అందిస్తే గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్థారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తూ ప్రతి గ్రామం నుండి ప్రతిభ కలిగిన క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు, తహాశీల్ధార్ వీరభద్రం, ఎంఈవో రాంసింగ్, ఎంపీవో గణేష్‌గాంధీ, పంచాయతీ కార్యదర్శులు, పీఈటిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని హంగులతో వసతి గృహం ఏర్పాటు

**వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత**

**- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో రూ.7.35కోట్లతో నిర్మించిన బాలికల వసతి భవనాన్ని స్థానిక





ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి పువ్వాడ ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యను ఎంపిక చేసుకున్న విద్యార్థులను మంత్రి అభినందించారు. వ్యవసాయ రంగాన్ని విద్యగా ఎంచుకోవడం దేశ ప్రగతిలో భాగస్వాములు కావడమే అని అన్నారు. తాను కూడా ఎంఎస్సి అగ్రికల్చరల్ గోల్డ్ మెడలిస్ట్‌ను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్ర హోదాలో వ్యవసాయ కళాశాలలో ఇంత మంచి కార్యక్రమం నా చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విభాగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి మన కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్, డిఎస్ఎ



జల్ల శ్రీనివాసరావు, అసిస్టెంట్ డీన్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంపై ఆరోపణలు అవాస్తవం

*దమ్మపేట, మే 15 ప్రభాతవార్త:*

దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మస్తాన్ వలీపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం అని సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధిని ఓర్వలేక కొంతమంది హెచ్‌ఎం మస్తాన్ వలీపై ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు. ఈ క్రమంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్ష్మి విచారణ చేపట్టారు. ఈ విచారణలో పాఠశాల ఆవరణలో ఉన్న షాపుల యజమానుల వద్ద అద్దెల రూపంలో అక్రమంగా వసూళ్ళు చేపడుతున్నారనేది అవాస్తవం అని షాపుల యజమానులు విద్యాశాక అధికారి లక్ష్మికి తెలిపారు. ఈ క్రమంలో షాపుల యజమానులు అందరూ ఒకే కమిటీగా ఏర్పడి అద్దెలను ఎస్ఎంసి చైర్మన్ ఆధ్వర్యంలో బ్యాంకులలో జమ చేస్తున్నామని తెలిపారు. ఈ దశలోనే కొంతమంది గిట్టనివారు పాఠశాల



ఉపాధ్యాయులు షాపుల యజమానుల మధ్య గొడవలు పెట్టడానికి చూస్తున్నారని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారికి షాపుల యజమానులు లిఖిత పూర్వకంగా రాసిన వినతిని సోమవారం ఎంఇఓ కీసరి లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పగడాల రాంబాబు, షాపుల యజమానులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వినీత్

*అశ్వారావుపేట రూరల్, మే 15 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ స్థానిక పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నేపథ్యంల పోలీస్ స్టేషన్‌లో రికార్డులను, నమోదు కాబడిన పలు కేసుల ఫైళ్ళను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. బాధితులకు న్యాయం చేకూర్చి పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెరిగేలా పనిచేయాలని పేర్కొన్నారు. అదే విధంగా సిబ్బందితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, సిఐ బాలకృష్ణ, ఎస్ఐ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడిని అరెస్ట్ చేయాలి

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :*

మహిళా రేజర్లపై జరుగుతున్న లైంగిక దాడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరపండని అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం ఖమ్మం నగరంలో ఇఫ్ట్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బైపాస్ రోడ్‌లోని రాపర్తి నగర్ దగ్గర ఆలిండియా రేజర్ల ఫౌండేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపి అయినటువంటి బ్రీజ్ భూషణ్‌సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ మాట్లాడుతూ.. బేటి పడావో బేటి బచావో అనే నినాదం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదేపదే చెబుతూ వస్తున్నారాని కాని ఆచరణలో మాత్రం శూన్యమని, తమ ప్రభుత్వంలో ఉన్నటు వంటి బీజేపీ ఎంపి, ఆల్ ఇండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఉంటూ అంతర్జాతీయ క్రీడావేదికలైన ఒలంపిక్స్ కామన్వెల్త్ ఏసిఎన్ గేమ్స్ తదితర పోటీలలో గోల్డ్, సిల్వర్ బ్రాంచ్ పథకాలను సాధించి దేశ గౌరవాన్ని నిలబెడుతూ దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేసిన మహిళా మల్లయోధులు(రెజర్లు) ఇప్పుడు వాళ్ళు ఫుట్పాతుల




మీద ధర్నాలు చేసే విధంగా మన ప్రభుత్వాలు నెట్టి వేయబడ్డాయని, న్యాయం కోసం వారు రెండవసారి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రోడ్లపైన నిరవధిక ధర్నా సాగిస్తున్నారు. అటువంటి మహిళా క్రీడాకారుల పట్ల ఎంపీ బ్రిజుభూషణ్ లైంగికంగా వేదిస్తున్నడు అని కంప్లైంట్ ఇచ్చిన కూడా పట్టించుకోకపోవడం అనేది నేరాచరిత్ర కలిగిన ఎంపీ మీద చర్యలు తీసుకోకపోవడం దాని వెనుక ఉన్న మత్లబ్ ఎంటో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, కోచ్‌లా లైంగిక వేధింపుల నుండి తమను కాపాడాల్సిన డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడే తమపై లైంగిక వేధింపులు సాగిస్తున్నాడని, 2016 నుండి మహిళా మల్లయోధులు రిపోర్ట్ చేస్తున్నారు. అయినా ప్రభుత్వాలు పట్టించుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ మహిళా రెజర్ల ప్రచారం కోసం ధర్నా చేయడం లేదని, బంగారు పథకాలతో ఎంతో కీర్తి ప్రతిష్టలు అందించారని, ఆర్జించారాని, తమ అలవెన్సు పెంచాలని కూడా ఆందోళనలు చేయడం లేదని, లైంగిక వేదింపులపై చర్యలు కోరుతున్నామని, వెంటనే ఆలిండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్ష పదవి నుంచి తొలగించి బీజేపీ నుండి కూడా సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల అరెస్టు చేసేంతవరకు సమాఖ్య పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండలు జనరెడ్డి, మోహన్‌రావు, బోడ నాగేశ్వరావు, మల్లేష్, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## జాబ్‌మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



*అశ్వారావుపేట రూరల్, మే 15 ప్రభాతవార్త:*

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 29న నిర్వహించనున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పొంగులేటి కార్యాలయంలో జాబ్‌మేళాకు సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ యాప్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 29న ఖమ్మంలో జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, సర్పంచ్ అట్టం రమ్య, అల్లాడి రామారావు, సూరనేని ఫణి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా



*అశ్వారావుపేట అర్బన్, మే 15 ప్రభాతవార్త:*

మండలంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండలంలోని ఊట్లపల్లి పంచాయతీ పరిధిలోని గంగారం, రామన్నగూడెంలో పంచాయతీలో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు.



ఈక్రమంలో 250 కుటుంబాలు బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే మెచ్చా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం సిఎం కెసిఆర్ కప్‌టోర్నమెంట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, తహాశీల్దార్ విల్సన్, సిడిపిఓ రోజారాణి, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడు మృతి

*అశ్వారావుపేట రూరల్, మే 15 ప్రభాతవార్త:*



అశ్వారావుపేట మండల సిపిఐ నాయకులు తిర్నాటి సత్యనారాయణ ఆదివారం రాత్రి గుండెపోటుతో ఆకస్మిక మృతిచెందారు. అశ్వారావుపేట మండల సిపిఐ కార్యదర్శిగా పనిచేసిన ఆయన ప్రస్తుతం ఎఐటియుసి డివిజన్ నాయకులుగా చేస్తున్నారు. ఆయన ఆకస్మికంగా మృతిచెందడం పట్ల పలువురు సత్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పదవులు కాదు..పనితనమే ప్రధానం

-సంత అభివృద్ధికి సంపూర్ణ సహకారం -ప్రజాభీష్టం మేరకే నడుచుకోవాలి-సంత చైర్మన్ అయిలయ్య, సభ్యుల ప్రమాణస్వీకారం

**-వైరా ఎంఎల్ఏ రాములునాయక్**

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 15*

సంత అభివృద్ధికి సంపూర్ణ సహకారం ఉంటుందని పదవులు పొందిన వ్యక్తులు పనితనమే ప్రదానంగా నడుచుకోవాలని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. కారేపల్లిలోగల సంత వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా బీమలవారిగూడెంకు చెందిన అడ్డగోడ అయిలయ్య సోమవారం ఆలయంలో జిల్లా ఎండోమెంటు ఇన్స్పెక్టర్ సమత ఆధ్వర్యంలో చైర్మన్, కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏను ఎండోమెంటుసిబ్బంది పగడాల మోహనకిష్ణ ఆధ్వర్యంలో పూజారి పూర్ణకుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు అనంతరం ఆలయ ఆవరణలో జరిగిన సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమాశంకర్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ సంత అబివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అయిలయ్య ఆధ్వర్యంలో అభివృద్ధి వేగంగా





కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రజలు వివిధ పార్టీల నాయకుల నుండివచ్చిన వినతులను పరిశీలించి సంత ఆవరణలో గల కళ్యాణమండపంతోపాటు చుట్టూ కాంపౌండ్ వాల్, అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా వివాహ ఇతర కార్యక్రమాలకు ఉపయోగపడేలా తీర్చి దిద్దాలని చైర మన్‌కు సూచించారు. పదవులు చేపట్టిన ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజలతో మమేకమై పనిచేస్తే మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రధానంగా ప్రజాసమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశలో బాదితులకు భరోసా కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు దేశానికి రైతు వెన్నుముక అయితే రైతులకు కెసిఆర్ వెన్నుముక లాంటి వాడన్నారు. నేడు వామపక్ష పార్టీలు బిఆర్ఎస్ తో కలసి రావడం శుభపరిణామన్నారు. వారి సలహాలు, సూచనలకు అనుగుణంగా వివిధ పథకాలను అమలు జరుగుతాయన్నారు. చైర్మన్ అయిలయ్య మాట్లాడుతూ సంత అభివృద్ధికి ఎంఎల్ఏ సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు గతంలో వేరొక పార్టీలో పనిచేసినా అబివృద్ది ఎజెండాగా కారేపల్లిలో రూ. 2కోట్ల వ్యయంతో రహదారులు, ఇతర పనులు పూర్తి చేసిన విషయం స్థానికులు తెలుసు అన్నారు ఈ కార్యక్రమంలో పసుపులేటి మోహన్‌రావు, ఎంపిపి శకుంతల, వైస్ఎంపిపి శ్రీనివాసరావు, జమా మసీదు కమిటి అధ్యక్షులు మున్నీరుద్దీన్, సాదిక్ ఆలీ, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బన్సీలాల్,డేగల ఉపేందర్, బానోతు కుమార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్ చైర మన్ దారావత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 15*

మన పల్లె.. మన ఎంఎల్ఏ కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండలం దుబ్బతండాలో సోమవారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ప్రారంబించారు దుబ్బతండాలో ఇంటింటికి తిరుగుతూ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని వాటికి సంబందించి పరిష్కారం కోసం అధికారులకు పలు సూచనలు చేసారు. కుటుంబాలలో ఆసరా, ప్రభుత్వ పథకాలు ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గుగులోతు రవి అనే వ్యక్తికి ప్రమాదానికి గురై పక్షవాతం వచ్చిన క్రమంలో ఎంఎల్ఏ కొంత ఆర్థిక సాయం అందించి వైద్యసహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాల విషయంలో అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అని వలువుర్ని అడిగి తెలుసుకున్నారు. కాగా 85 సంవత్సరాల వృద్ధురాలు ఎంఎల్ఏ సారూ నాకు పించన్ రావటం లేదని చెప్పింది. బుజ్జి అనే మహిళ తన భర్త రాంకీ నాలుగు సంవత్సరాల క్రితం మృతి చెందాడని తనకు కాలు విరిగిందని వృద్ధాప్య ఫించన్ మంజూరు చేయాలని ఎంఎల్ఏను వేడుకున్నారు. స్పందించిన ఎంఎల్ఏ మండల





అధికారులతో మాట్లాడుతూ పెన్షన్ మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలకు సంబందించి అర్హత ఉండి రాని వారికి సంబందించి ఎందుకు ఆగాయో వాటిని పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్య ,రహదారులు ,విద్యుత్, వైద్యం, పారిశుద్యం నిర్వహణ వంటి అంశాలపై గ్రామంలోని యువకులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కాగా స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించేలా చూడాలని సర్పంచ్‌ను ఆదేశించారు. మన పల్లె మన ఎంఎల్ఏ కార్యక్రమంలో స్థానికుల వినతులపై తక్షణమే పరిష్కరించే దిశలో అధికారులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. గ్రామానికి వచ్చిన ఎంఎల్ఏకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, నాయకులు తోటకూరి పిచ్చయ్య, బత్తుల శ్రీనివాసరావు, అడపా పుల్లారావు, సంతోష్ నాయక్, మండల ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, దుబ్బతండా సర్పంచ్ బద్రి, సొసైటి చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైస్‌చైర్మన్ మంగీలాల్, సర్పంచ్‌లు వద్మా మంగ్యానాయక్, భూక్యాకల్పన, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు బానోతు పద్మావతి, పప్పుల నిర్మల, మీడియా కోఆర్డినేటర్ రాంకిషోర్‌నాయక్, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభతోనే విజయ సాధన

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 15*

యువతీ యువకులు తమలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి లక్ష్యంగా మలుచుకుంటూ క్రమశిక్షణతో చేస్తే విజయం సాధించవచ్చని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ అన్నారు తెలంగాణ ప్రభుత్వం క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం 2023 కప్ మండల స్థాయి క్రీడాపోటీలను సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ ఆటలను ప్రారంబిస్తూ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడలకు నేడు దేశవ్యాప్తంగా ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్న క్రమంలో యువతీ యువకులు ఆసక్తి కనబరచాలన్నారు. మానసిక ఉల్లాసానికి తమలోదాగిన నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలను ఎంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇటీవల కాలంలో క్రీడలకు సంబందించి నిధులు కేటాయిస్తూ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి పంచాయతీలోని ఆట స్థలాలు ఏర్పాటుచేసిన విషయం విదితమేనన్నారు. మండల స్థాయిలో 3 రోజుల పాటు నిర్వహించే క్రీడలలో యువతీయువకులు చూపుతున్న ఆసక్తి పట్ల సంతోషం వ్యక్తం చేసారు గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులే నేడు జాతీయ పోటీలలో మంచి గుర్తింపు సాధిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా యువకులు, విద్యార్థులు విద్యతో పాటు శారీరక



వ్యాయామానికి ప్రాధాన్యత ఇచ్చే క్రమంలో రని ంగ్ కాలి నడకకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, ఎంఆర్వో ఎం శ్రీనివాసరావు, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ పి రామారావు, జడ్పి పాఠశాల హెచ్ఎం పవన్‌కుమార్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పి ఉమాశంకర్, ప్రధాన




## విద్యార్థులకు ఉపయోగపడనున్న శిక్షణా తరగతులు



*కారేపల్లి, ప్రభాతవార్త, మే 15*

విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని ఎసిఎంఓ ఎల్ రాములు అన్నారు సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో సోమవారం ముగిసిన వేసవి శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 15 రోజుల శిక్షణ తరగతుల్లో విద్యార్థులకు కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, డాన్స్,యోగా , వ్యాసరచనల్లో చక్కని శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉపయోగ పడేలా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నామా నాయక్, వెంకటేశ్వర్లు, రవి, రమణి, దుర్గా ప్రసాద్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోపై యూనియన్ స్టిక్కర్ గుర్తింపు కార్డు లాంటిది



*వైరా, మే15,ప్రభాతవార్త:*

ప్రతి ఆటోపై యూనియన్ స్టిక్కర్ ఉండటం గుర్తింపుకార్డు లాంటిదని వైరా ఎస్సై వీరప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో వైరా ఖమ్మం రూట్‌లో ప్రయాణించే ఆటో స్టాండ్‌లో మైత్రి ఆటోయూనియన్ స్టిక్కర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోపై యూనియన్ స్టిక్కర్ ఉండటం వలన ఆటోను త్వరగా గుర్తుపట్టడానికి వీలుగా ఉంటుందని, ఆటో యజమానులు డ్రైవర్లందరూ తమ తమ ఆటోలపై యూనియన్ స్టిక్కర్ విధిగా అతికించాలని సూచించారు. అనంతరం ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ మహిళల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆటో నడిపే ప్రతి డ్రైవర్‌కి లైసెన్స్, బండి పత్రాలు ఉండాలని, విధిగా ఖాకీ చొక్కా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేనిచో జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైత్రి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పమ్మి రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పమ్మి వెంకన్న, పమ్మి ప్రసాద్, కొత్తపల్లి అమృతరావు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డుల బహుమతుల ప్రధానం

*వైరా, మే15,ప్రభాతవార్త:*



ఫ్రైడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఖమ్మంలోని టిఎన్‌జిఓస్ భవనంలో జరిగిన ఫ్రైడ్ ఇండియా అవార్డుల బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ చేతుల మీదుగా తాళ్లూరి రవికుమార్, అజిత దంపతులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, వైరా సేవారత్న అవార్డును అందుకోవడం జరిగింది. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, దివ్యాంగ బాలబాలికలకు వారు అందిస్తున్న సహాయ సహకారాలకు 2022-23 సంవత్సరానికి గాను వారికి ఈ అవార్డు లభించింది. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, సిఎంఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అవార్డు గ్రహీతలను వైరా మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అభినందించారు.

# మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం



*కల్లూరు, మే 15, ప్రభాతవార్త*

కల్లూరు మండల స్థాయి సీఎం కప్ పోటీలను స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సోమవారం జెండా ఊపి అట్టహాసంగా ప్రారంభించారు. కల్లూరు మండలం నలుమూలల నుండి యువతీ యువకులు ఆసక్తిగా పాల్గొని ఈ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. కల్లూరు మండలం జట్టు నుండి ఎంపిక చేసి, ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపటం జరగతుంది. ఈ పోటీలలో పురుషులు 68 మంది, బాలికలు 31 మంది పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ప్రజాప్రతినిధులు, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, కాటంనేని వెంకటేశ్వరరావు, మేకల కృష్ణ, మండల పార్టీ నాయకులు పెడకంటి రామకృష్ణ, అధికార యంత్రాంగం కల్లూరు మండలం ఎంపిడిఓ బానోతు రవికుమార్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎస్సై రఘు, ఎంఈఓ దామోదర ప్రసాద్, హెడ్మాస్టర్ గడిపర్తి మాధవరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, వ్యాయామ దర్శకులు ఈ కార్యక్రమంలో పిడి పివి సత్యనారాయణరెడ్డి, పీఈటిలు విజయకుమారి, త్రివేణి, ఏనుగుల ఆంజనేయులు ఎంపిక నిర్వహణ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు పసుపులేటి వీరరాఘవయ్య, తప్పెట లక్ష్మి నరసయ్య ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి వారి యొక్క సహాయ సహకారాలు కల్లూరు ఈఓ కృష్ణారావు వారి యొక్క సిబ్బందితో వచ్చినటువంటి క్రీడాకారులకు మంచినీరు అందించడం క్రీడా ప్రాంగణాన్ని తీర్చిదిద్దడంలో కల్లూరు గ్రామ పంచాయితీ వారి యొక్క పాత్ర అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కూడాను నిర్వహణ కమిటి సభ్యులు అందరూ తరఫున ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.




## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



*పెనుబల్లి, మే 15, ప్రభాతవార్త*

వియం. బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడు తడికమళ్ళ నాగరాజు కూతురు మౌనిక వివాహానికి రూ. 27 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మండాలపాడుకి చెందిన తడికమళ్ళ నాగరాజు సుమారు పదేళ్ళ క్రితమే మృతిచెందాడు. అతని కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని పూర్వ విద్యార్థులు తలిచారు. దూర ప్రాంతంలో ఉన్న మిత్రులకు తెలియజేయడంతో స్పందించిన మిత్రులు రూ. 27 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని సోమవారం వివాహ వేడుక సందర్భంగా పెళ్ళికూతురు మౌనికకి పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ. శ్రీను, ఆర్ . కృష్ణయ్య, సిహెచ్. విఠల్, పరిమి రాఘవ కుమార్, నాళ్ళ నాగేశ్వరరావు, కొల్లి రాజశేఖర్, ఎలమంచి రాంబాబు, గురు లింగాచారి, సిహెచ్. ప్రభాకర్, కె. దాసు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిద్దాం



*త్రిపురారం,15మే,ప్రభాతవార్త:*

ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా శిభిరాలు దోహదపడతాయని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఈ నెల 15నుండి 17వరకు నిర్వహించే సిఎం కప్ క్రీడలను జెడ్పిటిసి ధనావత్ భారతి, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో కలిపి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 15నుండి 36 సంవత్సరాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన ఈ క్రీడలవల్ల తమలోదాగి ఉన్న క్రీడలను వెలికి తీయడంతో పాటు స్ఫూర్తిని చాటవచ్చన్నారు. అంతకుముందు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ క్యాక్రమంలో మిర్యాలగూడ క్లస్టర్ ఎపిడి నాగయ్య, ఎంపిడివో అలివేలు మంగమ్మ, వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎంపివో దూపాటి భిక్షం రాజు, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ధనావత్ బాస్కర్‌నాయక్; అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాద్యాయులు అఆవూరి వెంకన్న నాయక్, పలువురు పిఈటిలు పాల్గొన్నారు.

## ప్రశాంత్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

తల్లాడ మండల ఫొటోగ్రాఫర్స్ మరియు వీడియోగ్రాఫర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొడ్ల ప్రశాంత్‌ను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సన్మానించారు. క్రీడా మైదానం వద్ద చెర్రి ఇటీవల అసోసియేషన్‌కు ఎంపిక కాగా సన్మానించడంతో చెర్రి కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఆర్‌పై అవగాహన

*త్రిపురారం,15మే,ప్రభాతవార్త:*

ప్రస్తుత సమాజంలో వయసుతో సంబంధం లేకుండా సంభవిస్తున్న అకాల గుండెపోటుపై ప్రజలలో అవగాహన కలిగిఉండాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వరనయంలో నిర్వహించిన కార్డియో పలిమినరీ రిసాప్‌టేషన్ (సిపిఆర్)పై వివిద శాఖల అధికారులకు, ఉద్యోగులకు అవగాహన కలిగించారు. వైద్యాధికారి డాక్టర్ శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యాన్ని ప్రోత్సహించేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా ఆకస్మికంగా గుండె పోటుకు గురైతే 3నిముషాలలో హార్ట్ బీట్ ఈ సిపిఆర్ పద్ధతి ద్వారా తక్షణ చికిత్స చేసేందుకు అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జీవిత రక్షణకు దోహదం చేసే ఈ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని పలువురు కోరారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర



*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో సీఎం కప్ క్రీడలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు. సోమవారం స్థానిక వాలీబాల్ క్రీడా మైదానం నందు క్రీడలను ప్రారంభించి వాలీబాల్ సర్వీస్ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లాడ ఇండోర్ స్టేడియం మంజూరైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఎస్సై పి. సురేష్, కార్యదర్శి వై. సువర్ణ ఉమ, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దూపాటి భద్రరాజు, డి. వెంకటలాల్, సర్పంచ్‌లు జొన్నలగడ్డ కిరణ్, తూము శ్రీనివాసరావు, కోసూరి వెంకట నరసింహారావు, గుండ్ల వెంకటి, ఎంఆఓ ఎన్. దామోరద ప్రసాద్, వజ్రాల రామిరెడ్డి, బద్దం కోటిరెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలపేటలో కంటి వెలుగు ప్రారంభం



*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బాలపేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, సర్పంచ్ కోసూరి నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థులు అందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్, అంగన్‌వాడీ టీచర్, గ్రామ దీపిక, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

*చండూరు,15మే,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం సిఎం కప్ క్రీడా పోటీలను మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని ,మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరగుతుందని తెలిపారు.

## కర్ణాటక ఓటర్లు లౌకిక పార్టీని గెలిపించడం అభినందనీయం



*తల్లాడ, మే 15, ప్రభాతవార్త*

కర్ణాటక ఓటర్లు లౌకిక పార్టీని గెలిపించడం అభినందనీయం అని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలో దొడ్డా కృష్ణయ్య భవనంలో సోమవారం మాదినేని రమేష్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సిపిఎం సభ్యుల వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వానికి ఆదిలోనే హంసపాదులా కర్ణాటక ప్రజలు చావు దెబ్బతీశారన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు లౌకిక పార్టీలకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందన్నారు. మతతత్వం, కులతత్వాలను రెచ్చగొట్టి ప్రజలను మోసం చేసి కోట్లు పొందాలని ప్రయత్నం చేశారని, హిజబ్, హలాల్‌లను రద్దుపరుస్తూ, ముస్లిం రిజర్వేషన్ నాలుగు శాతాన్ని రద్దు చేసి ముస్లింల మనోభావాలను రెచ్చగొట్టారన్నారు. బిజేపియేతర పార్టీలు బిజేపిను అధికారంలోకి రాకుండా అడ్డుకట్ట వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి మాచర్ల భారతి, సిపిఎం సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి సిఎం చొరవ చూపాలి

*చండూరు,15మే,ప్రభాతవార్త:*

వివోఏల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చొరవ చూపాలని కల్లుగీత కార్మిక సంఘంజిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. చండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వివోఏల నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న గ్రామాలలో సేవ చేస్తున్న వివోఏల కృషిని ప్రభుత్వం వెంటనే గుర్తించి, వారిని క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 29 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదని వారు ఆవేధన వ్యక్తం చేశారు.

# కోలాహలంగా తెలంగాణ క్రీడా సంబురాలు ప్రారంభం

**కామేపల్లి,మే 15 ప్రభాతవార్త:** తెలంగాణ క్రీడా సంబురాలు కామేపల్లిలో కోలాహలంగా సోమవారం ప్రారంభం అయ్యాయి.సిఎం కప్ 2023 క్రీడా పోటీలను స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిపి బానోతు సునీత రాందాసు,ఎంపిడివో కుడుముల విజయ





భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కోట రవికుమార్,ఎంపివో జివిఎస్ ప్రారంభించారు. స్వయంగా ఎంపిడివో,తహశీల్దార్ కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపర్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.క్రీడలు శారీరక,మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. సిఎం కప్ 2023 క్రీడా పోటీలలో క్రీడాకారులు విరివిగా పాల్గొని నైపుణ్యంను ప్రదర్శించాలని కోరారు.క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రీడల పట్ల ఆశక్తిని పెంపొందించడం,గ్రామీణ క్రీడలకు జీవం పోయడంకు ఈ టోర్నమెంట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా రాందాసునాయక్,వైఎస్ ఎంపిపిఅజ్మీర విజయలక్ష్మీరాజునాయక్,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,పంచాయతీ కార్యదర్శి పెండ్ర



అనిల్‌కుమార్,హెచ్ఎం ఉమాశంకర్,కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, మండల పరిషత్ ఇంచార్జి పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు,ఐలవెంకట సత్యనా రాయణచారి,క్రీడాకారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**కామేపల్లి, మే 15 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఎస్సై అన్నం కిరణ్‌కుమార్‌సారధ్యంలో పోలీసులు ఖమ్మం పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమీషనర్ విష్ణుఎస్‌వారియర్ ఆధ్వర్యంలో ఈనెల 21న ఖమ్మం ఎస్‌బిఐటి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా విజయవంతం కోరుతూ ప్రచారం నిర్వహించి నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు పోలీసు



జాబ్ మేళా ఎంతగానో దోహదం చేస్తుంద న్నారు.పలు ప్రైవేట్,కార్పోరేట్ కంపెనీలలో యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవడం కొరకు పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.100కు పైగా కంపెనీలు 4000 ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.నెలకు10వేల నుండి 80వేల వరకు జీతభత్యాలు లభిస్తాయన్నారు.పోలీసుస్టేషన్‌లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. పూర్తి వివరాల కొరకుఎస్సై కామేపల్లి 8712659144,పోలీసు స్టేషన్ నెంబర్ 8712659145ను సంప్రదించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు,ఉద్యోగులు, యువజనులు,నిరుద్యోగులు పాల్గొన్నారు.

# ముడుపులు చెల్లిస్తేనే ధాన్యం తూకం

## -కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ఇష్టారాజ్యం- ధాన్యం కుప్పల వద్ద రైతుల పడిగాపులు

**చింతపల్లి,15మే,ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు కావడంలేదు. చింతపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రంలో పెద్ద ఎత్తున ధాన్యం నిలువలు ఉన్నా కొనుగోలు చేయడంలేదు. ముడుపులు చెల్లించిన వారి ధాన్యాన్ని మాత్రమే అప్పటికప్పుడు తూకం వేస్తున్నారని రైతు ఆరోపించారు.డబ్బులు ఇవ్వలేని రైతులు రోజుల తరబడి ధాన్యానికి కాపలా కాస్తూ నిరీక్షిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. తేమ,తాలు పేరుతోమిల్లర్లు కొర్రీలు పెడుతూ ఐకెపి కేంద్రంనుండి వెళ్లిన లారీలను దిగుమతిచేసుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.యుద్ద ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాల్సిన నిర్వాహకుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు డటంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.మిల్లర్లతో మాట్లాడి త్వరితగతిన దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తు న్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదంతా ఒక ఎత్తయితే ధాన్యం తేమ శాతం 17వస్తేనే ధాన్యం కొనుగోలు చేయల్సిన అధికారులు కాసులకు కక్కుర్తిపడి 60శాతంమ్యాచర్ వచ్చిన ధాన్యాన్నిసైతం కాంటాలు వేస్తున్నారని ,కొనుగోలు కేంద్రాలవద్ద రోజుల తరబడి నిరీక్షిస్తున్నా కొనుగోలు చేయని అధికారులు కాసులు చెల్లిస్తే అప్పుడే వచ్చిన ధాన్యాన్ని సైతం



కాంటా వేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడంలేదన్న చందంగా అధికారుల తీరు ఉందని రైతులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముడుపుల వ్యవహారానికి స్వస్తిపలికేలా , రైతులను నిండా ముంచుతూ దళారీలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

ఐకెపి సెంటర్‌కి ధాన్యం తెచ్చి ఇప్పటికి 20రోజులు గుడుస్తున్నా తేమ ఉందన్న సాకుతో రాత్రింబవళ్ల నరీక్షిస్తున్నా పట్టించుకోవడంలేదు. ఒక రైతు వద్ద 4వేల రూపాయలు కొనుగోలు చార్జి,కాంటావేయడానికి హామాలీలకు 3వేలు మొత్తం 7వేల రూపాయలు చెల్లిస్తే 60శాతం మ్యాచర్ వచ్చినా, ధాన్యం వచ్చిన ఒక్కరోజుకే కాంటా వేస్తున్నారు.

**మిడిదొడ్డి హరీష్ (రైతు ,వింజమూరుగ్రామం)**

ధాన్యం తెచ్చి నెల గడుస్తున్నా లారీలు రావడంలేదని కాంటాను 5రోజులుగా నిలుపుదల చేశారు. ఉదయం 7గంటలకే అధికారులు రైతువద్ద డబ్బులు తీసుకుని తేమ , తాలు చెక్ చేయకుండా ధాన్యం ఎలా ఉన్నా కాంటాలు వేస్తున్నారు. ఆధాన్యం తేమ శాతం చూడగా 61.2 వచ్చిందని, 20శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయడంలేదు. జిల్లా అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలి.




# క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకే క్రీడాపోటీలు



**నేలకొండపల్లి, మే 15 ప్రభాతవార్త:** గ్రామీణ క్రీడాకారుల లోని ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తోందని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. క్రీడాకారులు తమ లోని క్రీడ నైపుణ్యంతో నేలకొండపల్లి మండలం కు మంచి పేరు తేవాలని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ సంయుక్తంగా సిఎం కప్-2023 క్రీడాపోటీ నిర్వహణలో భాగంగా సోమవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం నందు మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్ క్రీడా పోటీలను జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, ఎంపివో శివ, గ్రామ ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, మండల పరిషత్ సూపరిండెంట్ బండి భాస్కరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, పిఇటిలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన జెడ్పీ వైస్‌చైర్మన్



**నేలకొండపల్లి, మే 15 ప్రభాతవార్త:** అజయ్‌తండా గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ రేషన్ దుకాణంను సోమవారం జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం చౌక ధరల దుకాణం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అజయ్‌తండా గ్రామ సర్పంచ్ బాణోత్ పార్వతి, భైరవునిపల్లి ఎంపిటిసి మెంబర్ మరికంటి ఉమారాణి, రేషన్ షాపు డీలర్ తులసీరామ్, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, బాణోత్ శంకర్, మరికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన షేక్ జానీపాషా

**నెక్కొండ, మే 15, ప్రభాతవార్త**

నెక్కొండ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన షేక్ జానీ పాషా ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సీమా పర్వీన్ (గ్రూప్స్) ప్రిపరేషన్ కొరకు లాంగ్ లివ్ పెట్టడం జరిగింది. కావున నర్మెట నుంచి నెక్కొండ ఎస్‌గా షేక్ జానీ పాషాను సీపీ రంగనాథ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.

# గొర్రెల పంపిణీలో లబ్ధిదారుల వాటా వారం రోజుల్లోగా చెల్లించాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**





కొత్తగూడెం, మే 15 - ప్రభాతవార్త:

రెండవ విడత గొర్రెలు పంపిణీలో ఎంపిక చేసిన లబ్ధిదారులు వారం రోజుల్లో లబ్ధిదారుని వాటా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో రెండో విడత గొర్రెల పంపిణీకి ఎంపిక చేసిన లబ్ధిదారులు మూలధన వాటా చెల్లింపు, సీఎం కప్ క్రీడలు నిర్వహణ, బయోమెట్రిక్ హాజరు, ధాన్యం, మక్కలు కొనుగోలు ప్రక్రియ తదితర అంశాలపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లాలో రెండో విడత గొర్రెలు పంపిణీకి 3487 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, వారిలో 1631 మంది లబ్ధిదారులు మూలధన వాటా చెల్లించారని, మిగిలిన 1856 మంది లబ్ధిదారులు మూలధన వాటా వారం రోజుల్లో చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు 2538 మంది లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్ చేశామని, మిగిలిన 949 మంది లబ్ధిదారుల వివరాలు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ ప్రక్రియకు అవసరమైన ధృవీకరణ పత్రాలు జారీ ప్రక్రియను తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పశుసంవర్ధక అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

**-అభివృద్ధి,సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ**

**-వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా మౌలిక సదుపాయాల కల్పన,నిధుల మంజూరు.**

**-మణుగూరుకు పాలిటెక్నిక్ కాలేజ్ మంజూరు**

**-తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**




మణుగూరు రూరల్,మే 15 ప్రభాతవార్త:

అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మౌలిక సదుపాయాల కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతో పినపాక నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుతుందని తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు అన్నారు. సోమవారం మణుగూరు జడ్పికో-ఎడ్యుకేషన్ పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని రేగా మాట్లాడారు.. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పేద ప్రజలకు మౌలిక సదుపాయలు కల్పించడంలో ఎక్కడ రాజీ పడకుండా దేశమే ఆశ్చర్య పడే విధంగా బ్రహ్మాండమైన అభివృద్ధి చేసి చూపిస్తున్నామన్నారు. ఏ రాష్ట్రంలో,ఎక్కడలేని అభివృద్ధి జిల్లాకో మెడికల్ కాలేజ్,అదేవిధంగా ప్రతి జిల్లాకు కలెక్టరేట్‌తో పాటుగా ఉచిత విద్యుత్, మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు.భద్రాద్రి జిల్లాకు సీతమ్మ బ్యారేజ్,సీతారామ ప్రాజెక్టుతో పాటుగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ త్వరితగతిన పూర్తి చేసుకొని ఉత్పత్తి చేస్తున్నామన్నారు. అలాగే వెనుక బడిన ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం,రవాణా కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ కోట్లాది రూపాయలు జిల్లాకు మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామానికి సెంట్రల్ లైటింగ్, బిటి రోడ్లు, అంతర్గత రహదారులు, కల్వర్టులు,పూలమొక్కల పెంపకం అందమైన సిటీగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గత నెల మార్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటిన సందర్భంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి గ్రామ పంచాయితీ అభివృద్ధికి రూ. 10లక్షల నిధుల మంజూరు జీవో విడుదల చేశారన్నారు. పార్టీలకు అతీతంగా 481 గ్రామ పంచాయితీలకు రూ.188 కోట్ల 10లక్షలు ఈ జిల్లాకు నిధులు మంజూరు సికె కేసిఆర్ కే సాధ్యమైయిందన్నారు.

**అభివృద్ధి పథంలో మణుగూరు మున్సిపాలిటీ దూసుకెళ్తోంది:**

మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.25 కోట్ల నిధుల మంజూరు, రూ.5కోట్లతో మున్సిపాలిటీ భవనం త్వరితగతిన టెండర్ ప్రక్రియ ప్రారంభం జరుగతుందన్నారు. అదేవిధంగా మణుగూరు ఆహ్లాదకర వాతావరణంలో మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులు,దాని చుట్టూ సిసి రోడ్,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పూలమార్కెట్ సె ంటర్‌లో జయశంకర్ సార్ విగ్రహం,పాత మణుగూరు గా ంధీ బొమ్మ సెంటర్‌లోఉన్న పాత మహాత్మా గాంధీ విగ్రహం తొలగించి అదేస్థానంలో గాంధీజీ కాంస విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మణుగూరు వంద పడకల ఆసుపత్రిలో అధునాతన పరికరాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. అదేవిధంగా బుధవారం డయాలసిస్ సెంటర్ ప్రారంభం చేయన్నామ న్నారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా పాలిటెక్నిక్ కాలేజ్ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.

బిజెపి పతనం కర్ణాటకతో ప్రారంభమైయింది: భారతీయ జనతాపార్టీ కులాల,మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందని.. బిజెపికి కర్ణాటక ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని,వంగివంగి దండాలు పెట్టిన ..ప్రజలు బిజెపిని ఓడించారన్నారు.రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోశం నర్సింహారావు, సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు,అడప అప్పారావు ,ముత్యంబాబు,జావిద్ పాష,ఏనిక ప్రసాద్, కోటేశ్వరరావు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన



కొత్తగూడెం టౌన్, మే 15 - ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ తమ జీవన విధానాన్ని మార్చుకోవాలని ఏరియా జీఎం జక్కం రమేష్ అన్నారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎండీ రజాక్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ... సింగరేణి ప్రాంతంలో ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎంతగానో మారి ఉన్నాయని, పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మన నిత్య జీవితంలోని అలవాట్లను మార్చుకోవాలన్నారు. ఇళ్ల నుంచి బయటకు వెళ్లేటప్పుడు విద్యుత్ దీపాలను బంద్ చేయడం, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ లైట్ వెలిగే వరకు వాహన ఇంజన్ ఆపివేయడం, మన కూరగాయలను పురుగుమందులు వేయకుండా మనమే పండించుకోవడం, పాడైన వస్తువులన్నీ బాగు చేయించుకొని వాడటం, ఎక్కడికైనా వెళ్తే మనతో పాటు ఒక స్టీల్ వాటర్ బాటిల్ తీసుకెళ్లాలని అన్నారు. అదే విధంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు జీవీ కోటిరెడ్డి, సామ్యూల్ సుధాకర్, టి.సత్యనారాయణ, మదన్‌మోహన్, మాధవ్, డి.కిరణ్‌బాబు, సుధాకర్‌లు పాల్గొన్నారు.



# సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం,మే 15, ప్రభాతవార్త:

2023 సీఎం కప్ పోటీలలో భాగంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను రాష్ట్ర రవాణాశ్శాఖ మాత్యు లు పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖో.. ఖో, కబడ్డి, అథ్లె టిక్స్, వాలీబాల్, పుట్ బాల్ క్రీడలను మంత్రి పువ్వాడ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంను అన్ని హంగులతో క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చి దిద్దామన్నారు. క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగి ఫిజికల్‌గా ఫిట్నెస్‌తో ఉంటారని తెలిపారు. జిల్లాలో వేసవి క్రీడా శిబిరాలలో 6 వేల పై చిలుకు పిల్లలు నమోదు చేసుకున్నారని, అందులో 50 శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్నవారేనని, అందరూ క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభను చా టాలన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం 6. గంటల నుంచి 9.గంటల వరకు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు పోటీలు నిర్వహించాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందు బాటుతో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు కార్యక్ర మంలో జిల్లా కలెక్టరన వీ.పి గౌతమ్ మాట్లాడుతూ సిఎం కప్ 2023 ని మున్సిపల్ , మండల స్థాయిలో సోమవారం నుండి ప్రారంభించినట్లు 5 విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల మున్సి పల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని , జిల్లా స్థాయిలో 11 విభాగాలలో పోటీలు ఉంటాయని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయి ఎంపిక చేస్తారని, రాష్ట్ర స్థాయిలో విభాగాలలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. 15 నుంచి 36 సంవత్సరాలు మధ్య ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. గ్రామాలలో ప్రతిభ ఉన్న క్రీడా కారులను ఈ పోటీలకు సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎదగడానికి ఈ పోటీలు మంత్రి వేదిక అవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, నగర్ మేయ ర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్స్‌సురభి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పరంధామరెడ్డి పాల్గొన్నారు.

# సీఎం కప్ 2023 క్రీడలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీఎం కప్ 2023 పేరున నిర్వహించనున్న పలు క్రీడలను సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖో ఖో, కబడ్డీ, పరుగు పందెం, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంను అన్ని హంగులతో, క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అన్ని క్రీడలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించామని, క్రీడాకారులు వారి క్రీడల్లో పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ వర్మ, జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి పాల్గొన్నారు.

